1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | ఆగస్టు 19, 2024 | www.navatelangana.com

ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



అనుమతి లేకుండా ఎవరైనా ట్రాక్టర్ నిర్వాహకులు అక్రమంగా ఇసుకను తరలిస్తే అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై రామ్మూర్తి తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున ముదిగొండ నుండి రెండు ట్రాక్టర్లలో అక్రమంగా కొండమల్లేపల్లికి ఇసుకను తరలిస్తుండగా ఇతరులు ఇచ్చిన సమాచారం మేరకు కొండమల్లేపల్లి బైపాస్ వద్ద ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి సీజ్ చేశారు. తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సోములుగౌడ్‌కు జపాన్ బ్లాక్ బెల్ట్ సర్టిఫికేట్

నవతెలంగాణ-నకిరేకల్



జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా16వ నేషనల్ మాన్సూన్ ప్రత్యేక శిక్షణా తరగతులు రాయపూర్, చత్తీస్గడ్‌లో ఆగస్టు 16 నుండి 18 వరకు జరిగాయి. ఈ శిక్షణ తరగతులలో నకిరేకల్ డివిజన్‌కు చెందిన మాస్టర్ అంతటి సోములుగౌడ్ జపాన్ బ్లాక్ బెల్ట్ మూడవ డిగ్రీ సర్టిఫికెట్, ఇన్స్ట్రక్టర్ లైసెన్స్, జపాన్ మెంబర్షిప్ కార్డులను జపాన్ మాస్టర్ షిహాన్ టకుయా టనియామా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియా చీఫ్ షిహన్ ఆనంద్ రత్న, సౌత్ ఇండియా చీఫ్ సెన్సయ్ రాపోలు సుదర్శన్ మాస్టర్లు పాల్గొన్నారు. నకిరేకల్ డివిజన్ చెందిన అల్వాల అంజి మొదటి డిగ్రీ సాధించాడు. సిహెచ్ శివరాం, చరణ్ కుమార్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారని మాస్టర్ సోములు గౌడ్ తెలిపారు.

వ్యవసాయం దేశానికి ప్రధాన జీవనాధారం

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

వ్యవసాయం అనేది దేశానికి ప్రధాన జీవనాధారమని, ఒకప్పుడు చేసే వ్యవసాయానికి నేడు చేసే వ్యవసాయానికి చాలా మార్పులు వచ్చాయని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో శనివారం నుండి కొనసాగిన వ్యవసాయ ప్రదర్శన ఆదివారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అధునాతన పద్ధతులు, నూతన యంత్రాల వాడకం సరిగ్గా తెలుసుకుని వ్యవసాయం చేసే వారు ఆదాయాన్ని పొందుతున్నారని ఆయన చెప్పారు. చాలా మంది యువకులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలను సైతం వదిలి



అధునాతన పద్ధతులలో వ్యవసాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఎంతో శ్రమించి అన్ని కంపెనీలను ఒప్పించి ఇంత పెద్ద వ్యవసాయ ప్రదర్శనను ఏర్పాటు చేసిన రైతుబడి నిర్వాహకులు రాజేందర్ రెడ్డిని అభినందిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ కూలీలు దొరక్కపోవడం అనేది ప్రధాన సమస్యగా ఉందని, ఆ సమస్యను అధిగమించేందుకు అధునాతన యంత్రపరికాలను వాడే పద్ధతులను తెలుసుకోవాలని ఆయన తెలిపారు. రైతులకు మేలు చేసే కార్యక్రమాలను నిర్వహించేందుకు ఎప్పుడు తన వంతు సహకారం అందిస్తానని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీల ప్రతినిధులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ ఖయ్యూమ్ బేగం, సీనియర్ నాయకులు యామ దయాకర్ , అయితగోని స్వామిగౌడ్, మందాడి మధుసూదన్ రెడ్డి , పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారు

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారిఐలయ్య

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించాయని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వ్యవసాయ కార్మిక కుటుంబాలకు ఏడాదికి 12వేల రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికుల కూలిరేట్ల జీవోను సవరించి అమలు చేయాలని అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చేలా కేటాయింపులు ఉన్నాయన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా నేటికీ రాష్ట్రంలో ఉన్న రైతులకు రైతు బంధు ద్వారా రుణాలు రైతుల ఖాతాలో వేయలేదని వెంటనే వేయాలని, అలాగే 6 గ్యారంటీలో భాగంగా అధికారంలోకి రాగానే రైతులకు



రెండు లక్షల లోపు రుణమాఫీ ఆగస్టు 15 లోగా చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో 60 లక్షల మంది రైతులు అరువులుగా ఉండగా కేవలం 22 లక్షల మందికి రుణమాఫీ చేసి మిగతా రైతులకు అన్యాయం చేస్తున్నారని వెంటనే 49 వేల కోట్లు రుణమాఫీకి కేటాయించి అందరికీ ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు ఈనెల 26, 27, 28 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నట్లు రాష్ట్ర నలుమూలల నుండి 550 మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు,నాయకులు దండంపల్లి సరోజా,కత్తుల లింగస్వామి, పిల్లుట్ల సైదులు, మన్నే బిక్షం,రవి నాయక్, రాములు పాల్గొన్నారు.

లైంగికదాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి



- ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా 30 రోజుల్లో శిక్షలు విధించాలి
- పాలడుగు ప్రభావతి డిమాండ్
- ఐద్వా ఆధ్వర్యంలో నల్గొండలో నిరసన ప్రదర్శన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రాణాలు కాపాడే యువ డాక్టర్ పైన అత్యంత దుర్మార్గంగా సామూహిక లైంగికదాడి జరిపి హత్య చేయడాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి తీవ్రంగా ఖండించారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రత్యేకమైన చట్టాన్ని రూపొందించి 30 రోజులలో నిందితులకు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ముఖ్యమంత్రి ఇప్పటికీ అక్కడ జరుగుతున్న పరిణామాలను కంట్రోల్ చేయడంలో విఫలం చెందారని విమర్శించారు. డాక్టర్లు ప్రశాంతంగా నిరసన తెలియజేస్తున్న వారిపై మూకుమ్మడి దాడి చేసి చంపడానికి ప్రయత్నించి టెంటు పగలగొట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్న పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మమతా బెనర్జీ వెంటనే రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ మాఫియా ముఠాలను అరికట్టడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని వాటిని అణిచివేసి నిర్మూలించే దాంట్లో విఫలం చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ప్రత్యేక ఫోర్సును ఉపయోగించి అలాంటి హత్యలు, హత్యాచారాలను అరికట్టాలని తెలిపారు. ఒక నిర్భయ, ఒక అత్రాస్, ఒక



మౌమిత ఇలాంటి ఘటనలు ఇంకా ఎన్ని చూడాలని ఆవేదన చెందారు. 78 ఏళ్ల స్వాతంత్ర వేడుకలు ఒకపక్క జరుగుతున్న తరుణంలో అత్యంత దారుణంగా హత్య చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిట్ట సరోజ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, పాదూరి గోవర్ధన, లీగల్ సెల్ కన్వీనర్ మేకల వర్ధ, బొల్లేపల్లి మంజుల, జిల్లా కమిటీ సభ్యురాలు కనుకుంట్ల ఉమారాణి, పుష్పలత పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలంలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది .ఎస్ ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ శివారులోని బస్ స్టాపు వద్ద రోడ్డు ప్రక్కన ఒక గుర్తు



తెలియని మగ వ్యక్తి ఉన్నట్లు పోలీసులకు ఈ నెల8 వతేదీన గుర్తించారు. అతనికి సుమారు (80) ఈ విషయం తెలుసుకొని పెద్దవూర పోలీసు వారు వెళ్లి అతని గురించి చుట్టుపక్కల విచారించగా సదరు వ్యక్తి రెండేండ్ల నుండి చుట్టుపక్కల భిక్షాటన చేసుకుంటూ ఉండేవాడని తెలిసిందని తెలిపారు.అతని ఆరోగ్య పరిస్థితి బాగా క్షీణించి ఉండడం వల్ల ఈ నెల 08 న అతనిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో నాగార్జునసాగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించామని తెలిపారు.అనంతరం మెరుగైన చికిత్స కోసం అతన్ని నల్గొండ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఈ నెల 16 రాత్రి సమయంలో నల్గొండ ప్రభుత్వాస్పత్రిలో చనిపోయాడని తెలిపారు.అనంతరం అట్టి వ్యక్తి శవం ప్రభుత్వాస్పత్రి నల్గొండ మార్చురీ గదిలో భద్రపరచనైనదని ఇట్టి వ్యక్తికి సంబంధించిన బంధువులు గాని తెలిసినవారు కానీ ఎవరైనా ఉంటే ఈ కింది నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలుపగలరని కోరారు ఫోన్ నెంబర్లు 8712670198, 9700125494.

ఇంటెక్ టన్నెల్ రక్షణ గోడను పరిశీలించిన రాష్ట్ర విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ సభ్యులు

- కనిపిస్తున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారులు అలసత్వం
- ఎంత నష్టం జనరిగిందో త్వరలో నివేదిక

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం సుంకిశాల వద్ద కుప్పకూలిన ఇన్‌టెక్‌వెల్ టన్నెల్ రక్షణ గోడను ఆదివారం తెలంగాణ స్టేట్ విజిలెన్స్ కమిషన్ ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో బృందం పరిశీలించింది. అనంతరం తెలంగాణ స్టేట్ విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ కమిషన్ కేఆర్ నందా మాట్లాడారు. ఈ నెల 01న సుంకిశాల ఇన్ టేక్ వెల్ టన్నెల్ కూలిపోతే ఎందుకు వారం రోజులు గోప్యంగా ఉంచారో సంబంధిత అధికారులు వివరణ ఇవ్వాలనికోరారు.ఈ విషయమై ఇప్పటికే జల మండలి ఈడీ సత్యనారాయణ, డైరెక్టర్, ముగ్గురు ఇంజినీర్లపై సస్పెన్షన్ వేటుపడినా ఇంతవరకు వివరణ ఎందుకు ఇవ్వలేదన్నారు.నీటిమట్టం కూడా భారీగా ఉన్న సమయంలో రక్షణ గోడ వెనక గేటును ఏర్పాటు చేసి,సొరంగాన్ని పూర్తిస్థాయిలో ఓపెన్ చేయడం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నామన్నారు. దీన్ని బట్టి గేటు ఏర్పాటు పనులు పూర్తిస్థాయిలో చేయలేదని తెలుస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.2,215 కోట్లతో ఈ పథకం పనులు మొదలయ్యాయని మొదటి నుంచే పనులల్లో పర్యవేక్షణ లేకనే నష్టం జరిగిందని అభిప్రాయ పడుతున్నామన్నారు.సొరంగంలో రక్షణగోడకు వెనక భాగాన గేట్‌ను అమర్చారని ఎలాగూ గేటు, రక్షణ గోడ ఉన్నదనే భావనతో ఆ సొరంగాన్ని పూర్తిస్థాయిలో ఓపెన్ చేశారని తెలిపారు.ప్ర మాదం జరగడం వెనక ఇంజినీర్ల అంచనా లోపమేనని అభిప్రాయం వ్యక్తమవుతున్నదని తెలిపారు.నాగార్జునసాగర్‌లో ఇంతస్థాయిలో నీటిమట్టం ఉండడంతో పాటు లక్షల క్యూసెక్కుల వరదవచ్చి చేరుతున్న సమయంలో సొరంగం



పూర్తిస్థాయిలో ఓపెన్ చేయకుండా ఉండాల్సిందని అన్నారు. మిడిల్ టన్నెల్‌లో రక్షణ గోడ వెనక గేటు అమర్చిన అధికారులు పంపుహౌజ్ స్లాబ్ పూర్తయిన తర్వాత దాని నుంచి గేటుకు టైబీమ్స్ నిర్మించాల్సి ఉన్నదని, ఆ పనులు పూర్తయిన తర్వాత సొరంగం పూర్తిస్థాయిలో ఓపెన్ చేస్తే బాగుండేదని ఇది ఇంజినీర్ల అభిప్రాయ పడుతున్నారని అన్నారు. సాగర్ జాలాశయంలో ఇంత నీటిమట్టం, ఈస్థాయి వరద ఉన్న సమయంలో పనులు చేపట్టాల్సిన ప్రక్రియ కాదని మాత్రం పలువురు చెప్తున్నారని ఎగువ నుంచి వస్తున్న వరదల వల్ల ఈసారి సాగర్ పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉన్నకాబట్టి ఎండాకాలంలోగానీ ప్రాజెక్టులో నీటిమట్టం 510 అడుగులకు చేరిన సమయంలో మాత్రమే పంపుహౌజ్‌లో నీటిని ఖాళీ చేసే అవకాశం ఉంటుందని ఇంజినీర్లు భావించినా ఆలా జరుగులేదని తెలిపారు. ఈ ఘటనపై ఎంతనష్టం జరిగింది, ఎవరి బాధ్యత ఎంత వుంది, కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా, అధికారుల అలసత్వమా అనేది త్వరలో నివేదిక పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ కార్యదర్శి నిర్మల, అసిస్టెంట్ కార్యదర్శి సీతారాములు, ప్రకాష్ కిషోర్, స్టేట్ అధికారి ఎల్వి ప్రసాద్, సుకులేష్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

పెన్షన్లు ఇవ్వడంలో మోసగించిన కాంగ్రెస్

నవతెలంగాణ-దేవరకొండ

వికలాంగులు, వితంతువు, వృద్ధులు, ఒంటరి మహిళల కు పెంచిన పెన్షన్లు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కాల జంగయ్య ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో నిర్వహించిన వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే డిసెంబర్ నుండి సామాజికపెన్షన్లు పెంచి పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు పెంచిన పెన్షన్లు ఇవ్వకపోవడం ప్రజల్ని మోసం చేసినట్లేనన్నారు.శ్రీరామదాసు వెంకటాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పచ్చిపాలకృష్ణయ్య, జిల్లా నర్సింహ, రవీందర్, ఆదాం,పెరిక శ్రీనివాసులు, కొమ్ముహరి, రామేశ్వరి చైతన్యరెడ్డి ఇందిరా, నరిసంహ, ఆనందు, బద్యానాయక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ టీచర్లకు వెంటనే బదిలీలు చేపట్టాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మోడల్ స్కూల్ టీచర్లకు బదిలీలు వెంటనే చేపట్టాలని, 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఈనెల 21 న హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద నిరాహారదీక్షను ఉద్దేశించి, ఆదివారం నల్లగొండలోని యుటిఎఫ్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం, టిఎస్ఎంఎస్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి పలువురు యుపిఎస్సి నాయకులు మాట్లాడారు. యుపిఎస్సి



భాగస్వామ్య సంఘాల సహకారంతో జరిగే నిరాహార దీక్షనువిజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఎస్ఎంఎస్టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపాటి క్రాంతికుమార్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, కోశాధికారి శేఖర్ రెడ్డి, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకులు, టీఎస్ ఎంఎస్ టిఎఫ్ జిల్లాకోశాధికారి వెంకట్రావ్ పటాలే, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు దయాళ్ ప్రకాశ్, యాదగిరి, యు ఎస్ పి సి సభ్యులు పగిళ్ళ సైదులు, నర్సిరెడ్డి,రవి, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలపై ఫిర్యాదులకు కలెక్టరేట్‌లో కాల్ సెంటర్

- అదనపు కలెక్టర్ టీ. పూర్ణచంద్ర

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ఫిర్యాదుల నమోదుకు జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లో కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కాల్ సెంటర్ ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు నిరంతరాయంగా ఫిర్యాదులు స్వీకరిస్తుందని, ఇందుకుగాను కాల్ సెంటర్ ఫోన్ నెం.18004251442కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. కాల్ సెంటర్ అధికారులు, సిబ్బంది ఫిర్యాదులను నమోదు చేసుకొని సంబంధిత



ఆసుపత్రి పరిపాలనాధికారులకు తెలియజేస్తారని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీల సేవలు, ప్రసూతి సేవలు, సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, విష జ్వరాలు, ఇతర అనారోగ్య విషయాలకు సంబంధించిన సేవలు ఎవరికైనా అందనట్లైతే కాల్ సెంటర్‌లోని పై నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండలోని ఏరియా ఆసుపత్రులలో 24 గంటల ప్రసూతి సేవల సౌకర్యాలను ప్రారంభించడం జరిగిందని, ఇందుకుగాను అవసరమైన డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, ఆయాలు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే డెంగ్యూకు సంబంధించి ప్రైవేట్ హాస్పిటల్స్‌లో వైద్యం పొందుతున్న రోగులు సైతం ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే కాల్ సెంటర్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

బహుజన యుద్ధ వీరుడు సర్వాయి



- హాజరైన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ఎదురుగా ఉన్న పాపన్న విగ్రహానికి సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు. సర్వాయి పాపన్నగౌడ్ చేసిన పోరాటాలు ప్రజా ఉద్యమాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, రామలింగయ్యయాదవ్, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, గుండు శ్రీరాములు, పొదిల శ్రీనివాస్, కాకునూరి బసవయ్య గౌడ్, గుణగంటి శ్రీనివాస్, పొలాగని వెంకటేష్‌గౌడ్, చెనగాని యాదగిరి, ఉదయ్ భాస్కర్, డా.రాజు, జెర్రిపోతుల రాములుగౌడ్, వెంకన్న బాసాని గిరి తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్య గౌడ్,అనంతుల పెద్దజంగయ్యగౌడ్, అనంతుల మల్లేష్ గౌడ్ అన్నారు. పాపన్నగౌడ్ 374 జన్మదిన వేడుకలను ఘనంగా కుర్మేడు గేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోల్కొండను ఏలిన మొదటి విప్లవ వీరుడు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ హరినాయక్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, గౌని జంగయ్యగౌడ్,రాటకొండ నరేంద్ర ప్రసాద్,జెల్లా నర్సింహాగౌడ్, పందుల. యాదయ్య గౌడ్, కల్లు గీత కార్మికుల సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు గౌనిరవిగౌడ్, మాజీ వార్డు సభ్యులు బుర్రి యాదయ్యగౌడ్,అనంతల మల్లేష్‌గౌడ్,రౌతు యాదయ్యగౌడ్,అలవాల వెంకటయ్యగౌడ్, గజ్జ అనిల్ గౌడ్, పవన్‌గౌడ్, చిక్కొండ సాయి, నూనె కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడరూరల్: పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్ఎఫ్ రాష్ట్ర నాయకుడు వస్కుల మట్టయ్య సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పోతుగంటి కాశీ,భరత్, కిరణ్, ఇమ్మానుయేల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ: బహుజనులు ఏకమై రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని తెలంగాణగౌడ గీతా సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం దేవరకొండ మండలం తాటి కోల్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వేడుకలు గౌడ సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, చల్లమల్ల విజయ్ గౌడ్, జూలరు రేణు గౌడ్, ఎరుకల బాలరాజుగౌడ్,పల్సర్ వీరయ్యగౌడ్, పబ్బు సైదులుగౌడ్, హనుమంతు, సైదులుగౌడ్,పల్సా లాలయ్యగౌడ్, బాలగోని అంజయ్యగౌడ్, గణేష్‌గౌడ్, ధనరాజ్ గౌడ్, బాలస్వామి, రాఘవాచారి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో తెలంగాణలో బహుజనుల రాజ్యాధికార సాధన కోసం పోరాటాలు నిర్వహించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తండు సైదులు గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు దండెంపల్లి సత్తయ్య గౌడ్ పిలుపునిచ్చారు. నల్గొండ పట్టణంలోని 11వ వార్డు కతాలగూడెంలో సర్వాయి పాపన్న 374వ జయంతి సందర్భంగా నూతనంగా విగ్రహాన్ని ఆవిష్కరించి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలవంతుల పాలనలో ప్రజలు ఎప్పుడూ పీడితులే' అంటారు. అనాధిగా అణగారిన వర్గాలను అణిచివేస్తున్న ఆధిపత్యపు పాలనను అణగదొక్కిన వీరుని వీరగాథ ఇది. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆగస్ట్ 18, 1650లో ఒకప్పటి వరంగల్ జిల్లా షాపూర్‌లో జన్మించాడు. తల్లిదండ్రులు సర్వమ్మ, ధర్మన్న గౌడ్. పాపన్న షాపూర్‌లో కోట నిర్మించిన తరువాత ఆ ఊరి పేరు ఖిలాషాపూర్‌గా మారిందని తెలిపారు. చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో పాపన్న తల్లి నీడలో పెరిగాడు. మొఘల్ సైనికులు, భూస్వామ్య దొరలు, పెత్తందార్లు, వాళ్ల తాబేదార్లు, జమీందార్ల ఆగడాలను తట్టుకోలేని పాపన్న, క్షత్రియుడే కత్తి పట్టాలన్న నియమాన్ని మార్చిండని పేర్కొన్నారు. అప్పటి నుంచి పాపన్నను వీరుడిగా, పేద ప్రజల దేవుడిగా కొలిచేవారని తెలిపారు. సర్వాయి పాపన్న నిర్మాణాలు పాపన్న కోటలను, శత్రుదుర్భేద్యమైన దుర్గాలను నిర్మించాడని పేర్కొన్నారు. పశుపోషణ, వ్యవసాయం అంటే పాపన్నకు మక్కువ. కోటల నిర్మాణాలతో పాటు పెరకపల్లిలో చెరువును తవ్వించాడు. ఈ చెరువును సర్వాయి పాపన్న చెరువు అంటారు. ఇప్పుడు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిథ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గం పాపన్న ఏలుబడిలో పురుడు పోసుకున్నదే అన్నారు. ఆయన స్ఫూర్తిని నేటి బహుజనులు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు పాలకూరి సంతోష్ అధ్యక్షతన జరిగిన జయంతి ఉత్సవాలలో ఉపాధ్యక్షులు పజ్జూరి ప్రదీప్ గౌడ్, కార్యదర్శి దండెంపల్లి అనిల్ గౌడ్, మాజీ కౌన్సిలర్ దండంపల్లి సత్తయ్య, గౌడ్ బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ గుజ్జుల జనార్దన్ రెడ్డి, పజ్జూరి అంజయ్య, పనస దేవేందర్, పల్లె గోపి, చిరంజీవి, రాజు, ప్రవీణ్, యాదయ్య మారయ్య, పజూరి అంజయ్య గౌడ్, పజ్జూరి ఇంద్రయ్య గౌడ్, ముచ్చర్ల విజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న స్ఫూర్తిని కొసాగించాలి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర

సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిని అందరూ కొనసాగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని ఆదివారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. అతి సామాన్య కుటుంబంలో పుట్టి కుల వృత్తిని చేసుకుంటూ ఆనాడు కొంతమంది బడుగు, బలహీన వర్గాలపై చేసే అరాచకాలకు వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలబడిన సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న, ప్రధానకార్యాదర్శి, సీతారాములు, నకిరేకంటి కాశయ్య గౌడ్, మారయ్యగౌడ్, శంకర్‌గౌడ్, కల్లూరి సత్యనారాయణ గౌడ్, బి.సి. సంఘం అధ్యక్షులు చక్రహరి రామరాజు, బిసిసంక్షేమ సంఘం అధ్యక్షులు, దుడుకు లక్ష్మీనారాయణ, మిర్యాలయాదగిరి, గుండు వెంకటేశ్వర్లు, వి నారాయణ, కర్నాటి యాదగిరి, నెలపట్ల సత్యనారాయణ, పపనగుండ్ల అచ్చాలు, పాలడుగు నాగార్జున, రవీంద్రకుమార్, పందుల సైదులుగౌడ్, ఉప్పలగోపాల్, బిసి. సంఘ నాయకులు ఇతర ప్రముఖులు, వివిధ కుల సంఘ నాయకులు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నకిరేకల్ : సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని నకిరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని గౌడ సంఘం భవనం ఆవరణలో ఘనంగా నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు ఆర్. వీరబ్రహ్మం, సొసైటీ ఉపాధ్యక్షులు భూపతి వెంకట్ నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి చనగాని రవి గౌడ్, కోశాధికారి కొండ యాదగిరి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు మాధగోనీ వెంకన్న గౌడ్, చౌగోని వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని పెద్దకాపరి, గుండ్రాంపల్లి, ఉరుమడ్ల, ననేరడ గ్రామాలలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పెద్దకాపర్తిలో పోట్లపల్లి రవి ఆధ్వర్యంలో, గుండ్రాంపల్లిలో క్లౌండిన్య యువజన సంఘం అధ్యక్షుడు బోడిగె ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాలలో పెద్దకాపర్తిలో గౌడ సంఘం ప్రతినిధులు పోట్లపల్లి రవి, పోట్లపల్లి శ్రీధర్, పోట్లపల్లి నాగేష్ గుండ్రాంపల్లిలో బోడిగె సాయి, కోయగూర నర్సింహ్మ బోడిగె అంజయ్య, బత్తుల నర్సింహ్మ, చెరుకు రామలింగం, బోడిగె లక్ష్మయ్య, బోడిగె సైదులు పాల్గొన్నారు.

చండూరు: స్థానిక మున్సిపల్ కేంద్రంలో బీజేపీ పార్టీ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మొర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, రాష్ట్ర స్టడీ సర్కిల్ భూతరాజు శ్రీహరి,సింగిల్ విండో డైరెక్టర్ బోడ అంజనేయులు,పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి శివ,సీనియర్ నాయకులు చిలుకూరి అశోక్,మాజీ ఎంపీటీసీ రవిరాల శ్రీను,పార్టీ కార్యదర్శి చిట్టిప్రోలు వెంకటేశం, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సోమ శంకర్,పేర్ల గణేష్,బూతు అధ్యక్షులు గోళ్లూరి వెంకన్నపున్నా మహేష్, రమేష్, శ్రవణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో.. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు కోరిమి ఓంకారం, ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,ట్రాస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాస్, జిల్లా నాయకులు కోడి గిరి బాబు, పూల వెంకటయ్య, బూతరాజు వేణు, జావీద్, అంజనేయులు, ఇరిగి రాజు,ఇరిగి వెంకటేశం, రవి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | ఆగస్టు 19, 2024 | www.navatelangana.com

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన తాటిపాముల గ్రామానికి చెందిన రమేష్ మరియు సాన్విక వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, కందుకూరి లక్ష్మయ్య, నాయకులు మహమ్మద్ హఫీజ్, పత్తేపురం సుధాకర్, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-చివ్వెంల



రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడకు చెందిన చక్రి ఉద్యోగ నిమిత్తం కాకినాడ నుండి హైదరాబాద్‌కు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. అక్కలదేవి గూడెం శివారులోకి రాగానే ద్విచక్ర వాహనం డివైడర్ ను ఢీ కొన్న సంఘటనలో చక్రి తీవ్ర గాయాల పాలయ్యాడు. గాయపడ్డ వ్యక్తిని స్థానికులు 108 వాహనంలో సూర్యాపేటలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో చక్రి ఎడమ కాలు విరిగింది. చేతులు, నడుముపై తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడు హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్లుగా స్థానికులు చెప్పారు. జరిగిన రోడ్డు ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని చివ్వెంల ఎస్సై వెంకట్ రెడ్డి వెల్లడించారు.

వామ్మో.. వీధి కుక్కలు..

- రోజురోజుకి భారీగా పెరిగిపోతున్న వీధికుక్కల సంఖ్య
- భయాందోళనలో ప్రజలు
- చిన్నపిల్లకు పొంచి ఉన్న పెనుప్రమాదం
- మండలంలో క్రమంగా పెరిగిపోతున్న కుక్కకాటు కేసులు
- కుక్కలను నివారించాలని వేడుకుంటున్న ప్రజలు

నవతెలంగాణ-ఆత్మకూర్ (ఎస్)

ఆత్మకూర్(ఎస్) మండల పరిధిలో 31 గ్రామాలలో కుక్కల బెడదతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వీధులలో ఎక్కడ చూసినా కుక్కలు గుంపులు, గుంపులుగా కనిపిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. కుక్కల బెడదతో పిల్లల నుంచి వృద్ధుల దాకా వీధిలోకి రావాలంటే భయపడుతున్నారు. రహదారుల వెంట ద్విచక్ర వాహనదారుల వెంబడి పడుతుండడంతో వాహనదారులు భయాందోళన గుర్రై కిందపడి గాయాలపాలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. పసిపిల్లల నుండి పండు ముసలి వరకు అనేకమంది కుక్క కాటుకు గురవుతున్నారు. ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒకరు లేక ఇద్దరు చొప్పున చికిత్స కోసం వస్తున్నారని సిబ్బంది చెబుతున్నారంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు

మూగజీవాలనూ వదలని కుక్కలు..

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గొర్రెలు, మేకలు పెంచుతున్నారు. గ్రామాలలో కుక్కలు విపరీతంగా ఉండడంతో ప్రతిరోజు ఏదో ఒక మూగ జీవి పై కుక్కలు దాడి చేసి చంపుతున్నాయి. దీంతో గొర్రెల, మేకల పెంపకం దారులు ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారు. ఒక గొర్రెకు సంతలో 15వేల నుండి 20వేల వరకు డిమాండ్ ఉంది. అంత డిమాండ్ కలిగిన గొర్రెలను కుక్కలు చంపివేయటం మూలంగా ఆర్థికంగా గొర్రెల పెంపకం దారులు నష్టపోతున్నామని గొల్లుమంటున్నారు. గ్రామాలలో ప్రత్యేక అధికారులకు చెప్పిన పట్టించుకునే పరిస్థితి లేదని గ్రామాల్లో ప్రజలు వాపోతున్నారు. అధికారులు వాటిని నివారించి ప్రజలు వీధులలో స్వేచ్ఛగా తిరిగే విధంగా ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో కుక్కల భారీ నుండి ప్రజలను మూగ జీవాలను కాపాడాలని కోరుతున్నారు.

కుక్కల మూలంగా ఆర్థికంగా నష్టపోతున్నాము: వీరబోయిన పెద్ద లింగయ్య ఏపూర్



రేయనక పగలనక గొర్రెలను మేకలను కాసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న మేము. మా గొర్రెలు మేకలపై కుక్కలు దాడి చేయడం మూలంగా మా గొర్రెలు మృత్యువాత పడుతున్నాయి. రోజుకు కొన్ని మైళ్ళ దూరం నడిచి ఎండ, వాన, చలి వంటి వాటిని తట్టుకొని మూగజీవాలను మేపుకొని జీవనం కొనసాగిస్తున్నాము. ప్రతి ఏటా 40 గొర్లపై కుక్కలు దాడి చేసి చంపడం మూలంగా మేము ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నాము. కాబట్టి ప్రభుత్వం కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.

అర్ధరాత్రి కాదు.. పట్టపగలే నడిచే పరిస్థితి లేదు: చెక్కలు వీరభద్రం బొప్పారం



కుక్కల మూలంగా అర్ధరాత్రి కాదు వ ట్ట



పగలు కూడా వీధుల వెంట నడిచే పరిస్థితి లేదు. పసిపిల్లల నుండి పండు ముసలి వరకు కుక్కల దాడులకు గురవుతున్నారు. గ్రామంలో గత ఐదు రోజులలో ఆరుగురు వ్యక్తులపై కుక్కలు దాడి చేసినాయి.అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం తక్షణమే కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలి.

ఉన్నత అధికారులకు నివేదిస్తాం: నాగేంద్ర శర్మ మండల ప్రత్యేక అధికారి

కుక్కల వల్ల ప్రజలకు, మూగజీవాలకు రక్షణ లేదని విషయం మా దృష్టికి వచ్చింది. ఈ విషయమై తక్షణమే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కారం చేయడానికి కృషి చేస్తాం.



అన్నాచెల్లెళ్ల.. అనుబంధానికి ప్రతీక రాఖీ

నవతెలంగాణ-తిరుమలగిరి

కులమతాల పట్టింపు లేదు. బీద గొప్ప అన్న భేదం లేదు వయసుతో సంబంధం లేదు.. రాఖీ వచ్చిందంటే చాలు దేశమంతా సోదరమయంగా మారిపోతుంది నువ్వు చల్లగా ఉండాలి సోదరా అంటూ ఆడవాళ్లు రాఖీ కడితే నీకోసం నేనున్నాను అన్న అండని మగవారు అందిస్తారు.

పాశ్చాత్యుల ప్రభావంతో రోజుకో సంబరం వచ్చి పడుతోంది కానీ రాఖీ అలా కాదు. భాగవతం, భవిష్య పురాణం వంటి ప్రాచీన గ్రంథాలలోనే రాఖీ ప్రసక్తి కనిపిస్తుంది. విష్ణుమూర్తి దగ్గర నుంచి కృష్ణమూర్తి రాకిని ఆచరించిన ఘట్టాలు వినిపిస్తాయి వాటిలో కొన్ని..

భారతంలో శ్రీకృష్ణుడు శిశుపాలుడు అనే దుర్మార్గుడిని వధించాలని అనుకుంటాడు అందుకు తన సుదర్శన చక్రాన్ని ప్రయోగించగా.. సుదర్శన చక్రం ఆయన చేతిని వీడె క్రమంలో ఆయన చేతికి గాయం అవుతుంది ఆ గాయాన్ని చూసిన వెంటనే ద్రౌపది ఏ మాత్రం సంకోచించకుండా తన చీర కొంగును చించి శ్రీకృష్ణుని వేలికి రక్షగా చుట్టింది.

నన్ను అన్నగా భావించి ఆదుకున్నావు కాబట్టి నీకు ఎలాంటి ప్రమాదం వచ్చినా నన్ను తలుచుకో అని అభయం ఇచ్చాడు శ్రీకృష్ణుడు. ఈ సంఘటన రక్షబంధనానికి నాందిగా నిలిచిందని చెబుతారు. తర్వాత కాలంలో ద్రౌపది చీరను కౌరవులు నిండు సభలో అవమానించాలని అనుకుంటే దానిని అడ్డుకున్నాడు శ్రీకృష్ణుడు.

ఒకసారి ఇంద్రుని రాజ్యమైన అమరావతిని బలిచక్రవర్తి సొంతం చేసుకున్నాడు ఆ బలి చక్రవర్తిని ఓడించి తన రాజ్యాన్ని తిరిగి సాధించేందుకు ఇంద్రుడు బలి మీదకు యుద్ధానికి బయలుదేరడు ఆ సమయంలో తన భర్తకు విజయం కలగాలని కోరుకుంటూ ఇంద్రుని భార్య శచిదేవి, విష్ణుమూర్తిని వేడుకొంది. అంతట విష్ణుమూర్తి ఆమెకు ఒక రక్షను తన భర్తకు కట్టి యుద్ధానికి సాగనంపింది. ఆ యుద్ధంలో ఇంద్రుడు విజయం సాధించాడని వేరే చెప్పాలా!

తర్వాత కాలంలో యుద్ధానికి వెళ్లే భర్తలకు భార్యలు వీర తిలకాన్ని అద్ది రక్షణ కట్టి పంపించడం ఆనవాయితీగా వచ్చింది ఇదే క్రమంగా రక్షాబంధనంగా మారిందని అందరూ అంటుంటారు.

లోకమంతా రక్షాబంధనాన్ని జరుపుకుంటుంది కానీ వినాయకుని కుమారులకు రక్షాబంధనాన్ని కట్టేందుకు అక్క చెల్లెలు ఎవరు లేకపోయారు దాంతో వారి వేదనను గమనించిన వినాయకుడు సంతోషిమాత అనే దేవతను సృష్టించాడట ఈరోజున రాఖిని జరుపుకునే సోదరీ సోదరులను అమాత చల్లగా చూస్తుందని చెబుతారు.

పురాణాలు ప్రాచీన గ్రంథాలలోనే కాదు రాఖీ సంప్రదాయం మన చరిత్రలో అణువణువునా కనిపిస్తుంది అలెగ్జాండర్ మన దేశం మీదకు దండెత్తి వచ్చినప్పుడు అతడిని పురుషోత్తముడు అనే రాజు నిలువరించాడు పురుషోత్తముని చేతిలో తన భర్త హతమవుతాడు అనే భయంతో అలెగ్జాండర్ భార్య పురుషోత్తమును ప్రతిభిక్ష వేడుకుంటూ రాఖీని పంపిందట. మొగల్ పాలనలో చిత్తోడు రాజ్యాన్ని ఏలుతున్న కర్నాటి అనే రాణి కూడా అప్పటి మొగల్ చక్రవర్తి హుమాయునికి రాఖీని పంపిందని చరిత్ర చెబుతుంది. ఇక రవీంద్రనాథ్ ఠాగూర్ సైతం స్వాతంత్ర ఉద్యమంలో ప్రజలందరిని ఒకటిగా ఉంచేందుకు రక్షాబంధనాన్ని ప్రోత్సహించారట.

శ్రావణ పౌర్ణమి రోజున కేవలం రాఖీ మాత్రమే కాదు ఇతర ఇతర ప్రత్యేకతలు కూడా ఉన్నాయి జంధ్యం ఆనవాయితి ఉన్నవారు ఈ రోజున పాత జంధ్యం స్థానంలో నూతన జంధ్యాన్ని ధరిస్తారు. అందుకనే దీన్ని జంధ్యాల పౌర్ణమి అని పిలుస్తారు. విష్ణుమూర్తి జ్ఞాన స్వరూపమైన హయగ్రీవుడు ఉద్భవించింది. ఈ రోజునే. అందుచేత హయగ్రీవ జయంతిని జరుపుకుంటారు. ఇక బెంగాల్ రాష్ట్రంలో జూలన్ పౌర్ణమి పేరుతో ఈరోజున రాధాకృష్ణ విగ్రహాలు ఊయలలో ఉంచి ఊరేగిస్తారు. మరికొన్ని ఉత్తరాది రాష్ట్రాలలో కజరీ పౌర్ణమి పేరుతో గోధుమ నాట్లు వేస్తారు ఇక సముద్రతీరంలో ఉండేవారు నరాలి పౌర్ణమి పేరుతో సముద్ర దేవునికి కొబ్బరికాయలను సమర్పిస్తారు.

రాఖీ కట్టిన తర్వాత తన సోదరుని సకల విజయాలు కలగాలని ఆశిస్తూ అతనిగా హారతి ఇచ్చి నుదుట తిలకాన్ని దిద్ది తీపిని తినిపిస్తారు. ఇందుకు బదులుగా సోదరులు మనస్ఫూర్తిగా బహుమతులను అందిస్తారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



నవతెలంగాణ-మునగాల

మండల పరిధిలోని మాధవరం-నేలమర్రి రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందారు. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నేలమర్రి గ్రామానికి చెంది న రాంపంగు సురేష్(30) తాపీ వర్కర్‌గా పని చేస్తుంటాడు. ఈ క్రమంలోనే సుతారీ పని చేసేందుకు బైక్‌పై కోదాడ వెళ్ళుతున్నాడు. మాధవరం సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీ కొట్టడంతో లారీ కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతిచెందారు. మృతుడు ప్రజానాట్య మండలి కళాకారునిగా పని చేస్తున్నారు. శవపరీక్షలకోసం మృతదేహాన్ని కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆయన అకాల మరణం ప్రజానాట్యమండలికి తీరని లోటని ఆవేదన వ్యక్తంచేశారు.

రెండు బైకులు ఢీకొని ఇరువురు మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్



రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందిన సంఘటన మండల పరిధిలోని కాపుగల్లు క్రాస్ రోడ్డు మేళ్లచెరువు వెళ్లే ప్రధాన రహదారిపై శనివారం అంధ్యం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెరువు గ్రామానికి చెందిన మంగళపల్లి విజయ్ (21) తొగర్రాయి గ్రామానికి చెందిన కలకొండ సుదర్శన్ (28) సుదర్శన్ పని నిమిత్తం కోదాడ వచ్చి తిరిగి తన స్వగ్రామ్ వైపు వెళ్తున్న క్రమంలో మేళ్లచెరువు నుండి కోదాడ వైపు వస్తున్న విజయ్ ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. సుదర్శన్ హైదరాబాదులో సుతారి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం మన స్వగ్రామైన తొగర్రాయికి వచ్చాడు. ఈలోపులే తనని మృతువు వెంటాడింది. తన తల్లి కూడా మూడు నెలల క్రితమే చనిపోయింది. విజయ్ మహా సిమెంట్ కంపెనీలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఒకదాని ఒక కొడుకు చనిపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర దుఃఖంతో మునిగిపోతున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్య

నవతెలంగాణ-సూర్యాపేట

మూడు నెలలుగా జీతాలు ఇవ్వక పోవడంతో ఆర్థిక ఇబ్బందులతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి వసీం అత్తరాఖాన్(43) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం రాత్రి పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని ఇందరమ్మ కాలనీ ఫేస్-1లో నివసిస్తున్న వసిమ్ స్థానిక ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. భార్య రజిని (ఫజియాబేగం) కూడా జనరల్ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా ఉద్యోగం చేస్తోంది. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. కాగా మూడు నెలల నుంచి ఇద్దరికి కూడా జీతం రాకపోవడంతో వసిమ్ కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిస అయ్యాడు. శనివారం భార్య ఉద్యోగానికి, పిల్లలు స్కూల్కు వెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో భార్యకు సూసైడ్ నోట్ రాసిన వసిమ్ సీలింగ్ ఫ్యాన్కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. చుట్టుపక్కల వారు గమనించి భార్యకు సమాచారం ఇవ్వడంతో ఆమె వచ్చే సరికి మృతిచెంది ఉన్నాడు. భార్య ఫజియా బేగం పిర్యాదు మేరకు సిఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డియర్ రజిని.. నన్ను క్షమించు.. అంటూ సూసైడ్ నోట్

డియర్ రజిని (ఫజియా బేగం) నన్ను క్షమించు.. నిన్ను చాలా బాధ పెట్టాను. పిల్లలు జాగ్రత్త.. మనకు ఎవరూ లేరు.. మనిద్దరి జీవితంలో నేను చాలా ఊహలు కన్నాను. కానీ ఏదీ కుదరలేదు.



వచ్చే జన్మ ఉంటే మాత్రం నా పిల్లలలో ఎవరికైనా కొడుకుగా పుడతా.. అలాగే కొంతమందికి డబ్బులు ఇవ్వాలి. కింద వాళ్ల పేర్లు రాస్తున్న.. ఇవ్వకపోతే వాళ్లు తిట్టుకుంటారు.. అని లేఖలో రాశాడు. కాగా ఫజియాబేగం అసలు పేరు రజని. వారు మతాంతర వివాహం చేసుకున్నారు. వసీంది యాదాద్రి జిల్లా నారాయణపురం మండలం సర్వేలు గ్రామం.

ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్..

వసీం ఆత్మహత్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రతి నెలా ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులందరికీ జీతాలు ఇస్తున్నామని ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటోందన్న కేటీఆర్.. ఈ ప్రచారం పూర్తిగా అబద్ధమన్నారు. మూడు నెలలుగా జీతం రాకపోవడంతో మనస్తాపం చెందిన వసీం ఆత్మహత్య చేసుకున్నాడంటూ ట్వీట్ చేశారు.



బీఆర్ఎస్ బీమాతో.. కార్యకర్తలకు ధీమా

బీఆర్ఎస్ సభ్యత్వ బీమా చెక్కుల పంపిణీలో మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

బీఆర్ఎస్ సభ్యత్వ బీమాతో కార్యకర్తల కుటుంబాలకు ధీమా ఉంటుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ఇటీవల మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ బీమా చెక్కులను ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులకు ఆయన అందజేసిన అనంతరం మాట్లాడారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు అండగా నిలవాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలన్నీ సంచలనాత్మకమే అని పేర్కొన్నారు. పోరాడి సాధించిన తెలంగాణలో అధికారంలో ఉన్న పదేళ్ల అన్ని రంగాల అభివృద్ధితో పాటు తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. అన్ని రంగాల అభివృద్ధితోపాటు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకోవడంలో కేసీఆర్‌కు మరెవరు సాటిరారన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని తుమ్మల పెన్ పహాడ్ గ్రామానికి చెందిన అనసూయకు, అక్కరదేవి గూడెం గ్రామానికి చెందిన పుట్ట సుజాత, లక్ష్మి, రాయిని గూడెం గ్రామానికి చెందిన నరేష్ లకు పార్టీ సభ్యత్వ బీమాకు సంబంధించిన ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, మర్ల చంద్రారెడ్డి, జీడీ భిక్షం, తూడి నరసింహారావు, జూలకంటి సుధాకర్ రెడ్డి, జూలకంటి జీవన్ రెడ్డి, నర్సిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న జీవితం ఆదర్శప్రాయం

- సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలో కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు

నవతెలంగాణ-సూర్యాపేట

పెత్తందార్లపై, దోపిడి వ్యవస్థపై కొదమ సింహంల తిరుగుబాటు చేసిన పాపన్న జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎలుగూరి గోవిందు అధ్యక్షతన ఆదివారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకలో ఆయన మాట్లాడారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆగస్ట్ 18, 1650లో ఒకప్పటి వరంగల్ జిల్లా ఖీలాష్ పురంలో జన్మించారని పేర్కొన్నారు. పాపన్న షాపూర్‌లో కోట నిర్మించిన తరువాత ఆ ఊరి పేరు ఖిలాషాపూర్‌గా మారిందన్నారు. ఆకలిని, అవమానాలను, అణిచివేతలను అనుభవించిన చేతులతోనే రాజ్యాన్ని ఏలేందుకు దగాపడ్డ సామాన్యులను చేరదీసి దండు కట్టిండని తెలిపారు. పాపన్న నిర్మాణాలు పాపన్న



సూర్యాపేట..

కోటలను, శత్రుదుర్భేద్యమైన దుర్గాలను నిర్మించిండని ఇప్పటికీ పాపన్న ఆనవాళ్లు, కోటలు ఉన్నాయన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిథ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గం పాపన్న ఏలుబడిలో పురుడు పోసుకున్నదేనని పేర్కొన్నారు.

పిడికెడు మందితో మొదలైన పాపన్న సైన్యం 12 వేలకు చేరుకొని చిన్న చిన్న సంస్థాలను ఆక్రమించి, రాజ్యాన్ని విస్తరించాడని వివరించారు. కరీంనగర్, మెదక్, వరంగల్, నల్గొండ ప్రాంతాల్లో సుమారుగా 20పైన కోటలను జయించాడని కొనియాడారు. మొఘల్ చక్రవర్తులకు ధీటుగా సైన్యాన్ని తయారు చేసుకున్న పాపన్న వరంగల్ కోటపై దాడి తర్వాత ఆయనలో మరింత ఆత్మస్థైర్యం పెరిగిందన్నారు. ఓరుగల్లు కోట విజయం తర్వాత, భువనగిరి కోటను స్వాధీనపరుచుకున్నారని చెప్పారు. గోల్కొండ కోటపై ఓ కల్లుగీత కార్మికుడు రాజ్య పాలన చెయ్యడం ఇష్టంలేని అగ్రవర్ణ పెత్తందార్లు 1706లో



సూర్యాపేట కలెక్టరేట్.

మొఘల్ పాలకులతో చేతులు కలిపి పాపన్నపై దాడికి పూనుకున్నారని పేర్కొన్నారు. అయితే పాపన్న బలాన్ని సరిగ్గా అంచనా వెయ్యలేక వెనుకడుగు వేశారని తెలిపారు. పాపన్న జాడ కోసం ప్రతి పల్లెను జల్లెడ పడుతున్న మొఘల్ సైనికులు కల్లు మండువాలో పని చేస్తున్న పాపన్నను గుర్తించి పట్టుకుని తల నరికి ఢిల్లీ సుల్తాన్ బహదూర్ షాకు బహుమతిగా పంపారని మొండాన్ని గోల్కొండ కోట గుమ్మానికి వేలాడదీసినట్లు చరిత్రకారులు చెబుతుంటారని వివరించారు. బహుజనులు ఆయన స్ఫూర్తితో అణచివేతకు వ్యతిరేకంగా తిరగబడాలని కోరారు. అదే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు అబ్బగాని బిక్షం, ఉయ్యాల నగేష్, గుణగంటి కృష్ణ, బత్తుల జనార్ధన్, బోడపట్ల జయమ్మ ,జెర్రిపోతుల కృష్ణ, సోముల వెంకన్న ,బట్టుపల్లి నాగ మల్లయ్య ,పొడిశెట్టి సైదులు, బెల్లంకొండ ఇస్తారి, బోడ సైదులు, సోమగాన్ని మల్లయ్య, దోసేటి పిచ్చయ్య, కట్ట గోవర్ధన్, పందిరి సైదులు, రాచకొండ నాగరాజు, బొమ్మగాని మారయ్య, దేశగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట కలెక్టరేట్: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సర్వాయి పాపన్నగౌడ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లతా అన్నారు. ఆదివారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి, నివాళులర్పించి మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న జీవితం మనందరికీ స్ఫూర్తి అని, ప్రతి ఒక్కరూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, బడుగు బలహీనర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు,కల్లు గీత కార్మిక సంఘం నాయకులు, ఇంచార్జి డి బి సి డి ఓ సయ్యద్ అక్బర్ పాషా, టీఎన్జీవోఎస్, టీజీవో నాయకులు దున్న శ్యామ్ డా.,పి.గోపి,కలెక్టరేట్ ఏవో.సుదర్శన్ రెడ్డి, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గ్రంథాలయ చైర్మన్ వట్టెకుడి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకను శ్రీ వరవర రంగనాయక భాషా నిలయం గ్రంథాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాపిశెట్టి సత్యం, పోట్టా కిరణ్ కుమార్, కుంటి గొర్ల నాగభూషణం, భీముడు, కొండా నరసింహారావు, సురగాని నాగేంద్రబాబు, జాబ్ శెట్టి నాగ ప్రసాద్, బండి సత్యం,బండి కోటయ్య, జంగం రామారావు, ఇర్ల నారపరెడ్డి, కాసాని సత్యం,ఇర్ల నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి: జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్వాయి పాపన్న అని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్



కోదాడ రూరల్

ఎదురుగా ఆయన చిత్రపటానికి గౌడ కులస్తులు, పట్టణ ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి జిల్లా డైరెక్టర్ కొండా సైదయ్య గౌడ్, న్యాయవాది ఉయ్యాల నరసయ్య గౌడ్ , నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మరికంటి లక్ష్మణ్ గౌడ్, వేదశ్రీ వెంకటేశ్వర్లు గౌడ్ , పోలంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, మైత్రి మండవ మధు, ఉద్యోగ సంఘం నాయకులు కొండా వెంకటేశ్వర్లు గౌడ్ , కోసూరు బద్రి గౌడ్, వీరంకి నాగేంద్రబాబు గౌడ్, గాలి శ్రీనివాస్ గౌడ్, కారింగుల అరవింద్ గౌడ్, సైదులు గౌడ్, పగిడిపత్తి రామచంద్ర గౌడ్, సంపేట నరేష్ గౌడ్ కేశగాని రమేష్ గౌడ్, కాసాని మల్లయ్య గౌడ్, మట్టపల్లి సాలయ్య గౌడ్ పాల్గొన్నారు.

చిలుకూరు: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ప్రతి ఒక్క గౌడ సంఘం నాయకులు జరుపుకోవాలని జై గౌడ సంఘం ఉపాధ్యాయ అధ్యక్షులు సురగని లింగయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో శాఖా గ్రంథాలయం వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని నిర్వహించియ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి కడియాల వెంకటేశ్వర్లు గౌడ్ కట్టేకోల నాగయ్య గౌడ్ జై గౌడ సంఘం ఉపాధ్యాయులు కొండా



తిరుమలగిరి

వీరబాబు కొండా వెంకటేశ్వర్లు బెల్లంకొండ రాము బెల్లంకొండ నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి: సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమం తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలో గౌడ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గిలకత్తుల రామ్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ పాల్గొని సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి సర్వాయి పాపన్న పై గిలకత్తుల రమేష్ పాడిన పాటను విడుదల చేసి అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సొజు నరేష్, మాజీ జడ్పిటిసి పాలకుర్తి రాజయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, కందుకూరి లక్ష్మయ్య, గిలకత్తుల ప్రియలత రామ్ గౌడ్, ఫతేపురం సరిత,మొగుళ్ళ జితేందర్ వివిధ కుల సంఘాల నాయకులు కడెం లింగయ్య గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు జలగం రామచంద్రయ్య గౌడ్, అంబటిరాంబాబు, మహేష్ గౌడ్, అశోక్ గౌడ్, పెద్దాపురం సుధాకర్, వడ్లకొండ అనిల్, నాయని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని మండల పరిధిలో తంగేళ్లగూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో దేశగాని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ కల్లు గీత కార్మిక కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేశగాని నరసయ్య, అబ్బగాని బిక్షం, మామిడి శ్రీనివాస్, మామిడి కోటేశ్వరావు, కానుగు శేఖర్, గుణగంటి ఎల్లయ్య పందుల వెంకటేశ్వర్లు, కాకునూరి దస్తగిరి, కాకునూరి బిక్షం, కారింగుల నాగరాజు, యశ్వంత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
సోమవారం | ఆగస్టు 19, 2024 | www.navatelangana.com

ఘనంగా శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ అమ్మవారి బోనాలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మణికంఠనగర్‌లోని శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ అమ్మవారి 8వ వార్షికోత్సవ బోనాల మహోత్సవాన్ని ఆదివారం అంగ రంగ వైభవంగా నిర్వహించారు.మహిళలు బోనాలు ఎత్తుకొని శ్రీశ్రీశ్రీ మార్కండేయస్వామి దేవాలయం నుండి బొడ్రాయి, పురవీధులగుండా ఆటపాటలు, డప్పు చప్పుళ్ళ, శివసత్తుల విన్యాసాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, బొడిగె అరుణ, మాజీఎంపీటీసీ గోశిక సుమతికరుణాకర్, దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి, గోశిక రవి, గుర్రం నర్సింహా, గంజి రామచంద్రం, జెల్ల నర్సింహా, గోశిక రాజేందర్, వనంరాజు, బాల్యం చంద్రయ్య కోడి వనిత, వనం జయశ్రీ, గోశిక భావనారుషి, భిక్షపతి, బాలు, వనం ధనుంజయ, బాలరాజు, అంజయ్య పాల్గొన్నారు.

కుమారస్వామిని అభినందించిన ఎమ్మెల్యే సాంబశివరావు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎస్ఎల్‌పీ సంస్థ రాష్ట్రస్థాయిలో అందించే కళాకార్, సేవా రత్న పురస్కారానికి ఇటీవల ఎంపికైన, ఆలేరు నవతెలంగాణ తెలుగు దినపత్రిక రిపోర్టర్ యేలుగల కుమారస్వామిని హైదరాబాదు చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభలో ఇటీవల పలువురు ప్రముఖుల చేతులమీదుగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ జర్నలిస్ట్, సామాజిక సేవ పురస్కారాన్ని అందుకున్న సందర్భాన్ని పురస్కరిం చుకొని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదివారం అభినందించారు. శుభాకాంక్షలు తెలియ జేశారు. సామాజికంగా, జర్నలిస్టుగా ప్రజా సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తూ ప్రజలకు మరింత సేవ చేస్తూ పురో వృద్ధి చెందాలని ఆకాంక్షించారు.



గుట్ట దేవస్థానంలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదాద్రి దేవాలయంలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.ఆదివారం యాదగిరిగుట్టలో ఆ పార్టీ మండల పట్టణ కమిటీల సంయుక్త సమావేశం వంటేరు పెంటారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట దేవస్థానం అవినీతి జరిగిందని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శాసనసభలో మాట్లాడారన్నారు.కొత్త దేవస్థానంలో అన్ని రకాల అవినీతి షాపుల కేటాయింపులు నిర్మాణంలో ఇతర అంశాలలో జరిగిన అవినీతిపై ఎమ్మెల్యే శాసనసభలో ప్రస్తావించి



వదిలేయకుండా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.యాదగిరిగుట్ట మెడికల్ కాలేజీ ఏర్పాట్లు ఆలస్యం చేయకుండా దేవస్థానం కేటాయించిన 200 ఎకరాలలో వెంటనే మెడికల్ కాలేజ్ నిర్మాణపనులు చేపట్టాలని కోరారు.యాదగిరిగుట్ట దేవస్థానాన్ని నమ్ముకొని ఉన్న పేదలందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి,పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్‌రెడ్డి, పెద్ద కందుకూరు మాజీ సర్పంచ్ భీమగాని రాములు ,నాయకులు ఎస్.కె షరీఫ్, బంరెడ్డి ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక పాలసీ రూపొందించాలి

- **చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్**

నవతెలంగాణ-మోత్కూర్

కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వ విదానాలతో, నిర్వీర్యమైన చేనేత పరిశ్రమను, ప్రత్యేక పాలసీ రూపొందించి, చేనేత కార్మికుల ఆదుకోవాలని, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని, పద్మశాలి కాలనిలో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పదేండ్ల మోడీపాలనలో హౌజ్ కం వర్క్‌షెడ్, హెల్త్ ఇన్సరెన్స్, ఐసీఐసీఐ లొంబార్డ్, లాంటి అనేక సంక్షేమ పథకాలతో పాటు, చేనేత సంక్షేమబోర్డును కూడా రద్దు చేసిందన్నారు. ఎన్నడూ లేని విధంగా, నూలు, రంగులు, రసాయనాలు, బట్టలపై కూడా జీఎస్టీ పేరుతో పన్నులు వేసి, చేనేతను పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు.రాష్ట్రంలో నూతనంగా ఏర్పాడిన కాంగ్రెస్ ప్రభుత్వం,గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన, చేనేతకు చేయూత, చేనేతమిత్ర, చేనేత బీమా,పథకాలను అమలు చేస్తూ, జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి నెలకు ఐదు వేల రూపాయల చొప్పున, వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధంగా, రైతు భరోసా మాదిరిగా, చేనేత భరోసా పథకాన్ని ప్రవేశపెట్టడంతో పాటు, చేనేత పరిశ్రమ, కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక పాలసీ రూపొందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు పసునూరి యాదయ్య, లక్ష్మి, రేగోటి శ్రీను, పసునూరి రమేష్, పరిశురాములు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్రస్థాయి బూత్ కమిటీ ఎంపిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో ఆదివారం తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్రస్థాయి బూత్‌లనిఆలేరు, రాజపేట మండలాల పద్మశాలీలు, రిటైర్డ్ ఉపాధ్యాయులు చింతకింది మల్లయ్య బృందం ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. మొత్తం 561 ఓట్లు ఉండగా, 300 ఓట్లు పోలయ్యాయని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి నాయకులు ఆడపు బాలస్వామి, పద్మశాలీ సంఘం పట్టణఅధ్యక్షులు పాసికంటి శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు కటకంవెంకటేష్, బేతి రాములు, జిల్లాప్రధాన కార్యదర్శి. బింగి నర్సింహులు, జిల్లా కార్యదర్శి చిన్న నరసింహారావు, జిల్లా ప్రచార కార్యదర్శి గుజ్జ అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు చింత కింది రాములు, చిట్టి మిల్ల వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్, యువజన భాగం అధ్యక్షులు రాపోలు విక్రమ్, యువజన గౌరవాధ్యక్షులు మెరుగు శ్రీధర్, ఎలగందుల రామ ఋషి, సామల సత్యఋషి, చింతకిందిమురళి, కందగట్ల నరేందర్, దాసి



సంతోష్, ఎలగందులసురేష్, మంత్రి భాస్కర్, అంకం మల్లేశ్ పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నస్ఫూర్తితో బహుజనరాజ్యాధికారాన్ని సాధిద్దాం

- **కేజీకేఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు మాటూరి బాలరాజుగౌడ్**

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో భువనగిరికోట వద్ద గల పాపన్న విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 374 సంవత్సరాల కింద బహుజన రాజ్యాధికారాన్ని సాధించిన సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. మొగల్ పాలకుల దురాగతాల నెదిరించి, దోపిడీ, పీడన, వెట్టి చాకిరి, నిర్మూలన, సాంఘిక అసమానత్వం నిర్మూలనకై మొఘల్ పలకులపైయుద్ధం చేసి గెలిచిన తొలి తెలుగు బహుజన పాలకుడు పాపన్న అన్నారు.ఈ కార్యక్రమంలోభువనగిరి మండల కమిటీ అధ్యక్షులు పాండాల మైసయ్యమట్ట బాలరాజు, కొండ అశోక్,రంగా కొండలు గడ్డమీది సోములు, మచ్చభాస్కర్, దంతూరివెంకటేశం, మేడబోయిన శివానంద్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు: మండల కేంద్రంలోశ్రీతీ తెలంగాణ తల్లి చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి సందర్భంగా గౌడసంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా వేడుకలు



చౌటుప్పల్‌లో..

నిర్వహించారు. అనంతరం ప్రముఖ గౌడనాయకులు మాట్లాడుతూ...సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల కోసం పోరాడిన గొప్ప బహుజన వీరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు ఏఎస్ఐ భిక్షమయ్యగౌడ్, అడ్డగూడూరు గౌడసంఘం సొసైటీ అధ్యక్షులు పూజారి సైదులు, గౌడసంఘం తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి అనంతుల దేవాంజిగౌడ్, గౌడ సంఘం నాయకులు బొమ్మగాని లక్ష్మయ్యగౌడ్, రాచకొండ రమేష్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ బాకీ బాలయ్య, గజ్జెల్లి.రవి, బాలెంల సురేష్,నిమ్మలయాదయ్యగౌడ్, బడేటి సతీష్‌గౌడ్, బాల్యంల అరవింద్, గూడపునరేష్, బాలెంల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎం : మండలకేంద్రంలోని గౌడసంఘం కార్యాలయంలో పాపన్న చిత్రపటానికి గౌడసంఘం నాయకులు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్‌గౌడ్,కేజీకేఎస్ మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య ,రాయిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పంజాల వెంకటేష్, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య, ఉపాధ్యక్షులు నాతి రాజు, మండల నాయకులు బొడిగె వెంకన్న, నాతి బాలరాజు, రంగస్వామి, బత్తిని నరసయ్య, పరకాల నర్సయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాజపేట: రాజపేట మండలకేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్‌గౌడ్ 374వ జయంతి కార్యక్రమాన్ని ఆదివారం జాతిపిత మహాత్మా గాంధీ గాంధీ చౌరస్తాలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేజీ కేఎస్ సంఘం అధ్యక్షుడు పాండవుల లక్ష్మణ్ గౌడ్, కేజీ కేఎస్ రాష్ట్ర నెంబర్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్ గౌడ్, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ ఉపాధ్యక్షులు గోపాల్ గౌడ్' జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు గోపగాని యాదగిరి గౌడ్, బి ఉప్పలయ్య గౌడ్, జిల్లభిక్షపతి గౌడ్, నమిలకేదార్ గౌడ్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్, గుడిసెల వెంకటయ్య, అఖిలపక్ష నాయకులు ఇంజ నరేష్, బాలకృష్ణ గౌడ్, నగేష్ ,సంఘాల సొసైటీ అధ్యక్షులు యువకులు



ఆత్మకూర్‌ఎంలో...

నమిలే నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరికలెక్టరేట్ : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ బహుజన చక్రవర్తి బలహీన వర్గాలకు చెందిన సాధారణ పౌరుడని, అణగారిన వర్గాలను చేరదీసి గెరిల్లా యుద్ధ తంత్రముతో అనేక కోటలను స్వాధీనం చేసుకొని ఏడు నెలల పాటు గోల్కొండ రాజ్యాన్ని పాలించిన గొప్ప యోధుడని బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో ఎంతో మందికి స్ఫూర్తిదాయకమైన వ్యక్తిత్వం కలిగిన సర్దార్ పాపన్న గౌడ్ 374వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో



భువనగిరిలో..

నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: బడుగు బలహీనవర్గాల దిక్సూచి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి సందర్భంగా ఆదివారం ఆలేరు పట్టణంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన చక్రవర్తి , దళిత బహుజన విప్లవ వీరుడు, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో ఆగస్టు 18,1650 సంవత్సరంలో సగోని ధర్మన్న, సర్వమ్మ లకు జన్మిచండన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ నాయకులు కార్యకర్తలు గౌడ కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో

పాపన్న జయంతి వేడుకలు కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం



రామన్నపేటలో...

ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు ఘనగాని శంకర్ గౌడ్, ఘనగాని నరసింహులుగౌడ్, దుడల చంద్రమౌళి గౌడ్, టెంట్ హౌస్ బాలరాజుగౌడ్, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అదేవిధంగా ఆలేరు కురుమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు కురుమ సంఘం సభ్యులు ఎగ్గిడి శ్రీశైలం,మంగ నర్సింములు,బండి నాగయ్యాజుకంటి ఉప్పలయ్యపత్తి వెంకటేష్,దయ్యాల



వలిగొండలో..

సంపత్,మల్లెల శ్రీకాంత్ ,కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు. ప్రొఫెషనల్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు బొమ్మ కంటి బాలరాజు గౌడ్, గౌరవ అధ్యక్షులు గాజుల రామచంద్రయ్య గౌడ్ ,దూడల చంద్రమోహన్ గౌడ్, ఘనగాని శశికాంత్ గౌడ్, దూడల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మాల మహానాడు ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు తుంగ కుమార్ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఆలేరు మండలంలోని పలు గ్రామాలలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి గౌడ సంఘం సభ్యులు అభిమానులు నిర్వహించారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకొని సర్వాయి పాపన్న మోకు దెబ్బ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్, పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వాయి పాపన్న గోల్కొండ కోటను ఏలిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. అలాంటి నాయకుడి ఆశయాలు అనుగుణంగా నేటి యువతరం నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సతీష్ గౌడ్, మాసాపేట నరేందర్ గౌడ్, మిట్టపల్లి పాండుగౌడ్, మిట్టపల్లి భాస్కర్ గౌడ్, మాసపేట రాజు గౌడ్, బైరి సంపత్ గౌడ్ ,గంధమల్ల.



ఆలేరులో..

కిష్టయ్య, దూడల దశరథ గౌడ్, మామిడాల కిరన్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా మార్చాలని, సర్వాయి పాపన్నకు నిజమైన నివాళి అని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దూపటి వెంకటేష్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు.మండల కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పూజారి కుమార స్వామి, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, తండ యాదగిరి, దూసరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఆదివారం బహుజనాల నాయకుడు, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374 వ జయంతి సందర్భంగా, గ్రామ యువకులు గ్రామపంచాయతీ ఆవరణలో చిత్రపటానికి పూలమాలలు వేసి, జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి, ఆలేరు మండల నాయకులు కొంతం సిద్ధార్థ గౌడ్, యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి గౌడసంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఘనంగా నిర్వహించారు. సర్వాయి సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మారగోని అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మారగోని జంగయ్యగౌడ్, సంఘం దేవేందర్,అంజయ్య, అంజయ్య, శంకరయ్య, శ్రీను, వెంకటేశం, మల్లేష్,దయాకర్,వెంకటేశం, శ్రీను, అంజయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయ్ పాపన్నగౌడ్ 374వ జయంతి వేడుకలను



భువనగిరిలో...

ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణకేంద్రంలోని సర్దార్ సర్వాయ్ పాపన్నగౌడ్ విగ్రహానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్, ప్రధానకార్యదర్శి తొర్పునూరి వెంకటేశ్‌గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, ఉపాధ్యక్షులు చెవగోని వెంకటేశ్, మునుకుంట్ల సత్యనారాయణ, తొర్పునూరి బాబు, ఉడుగు మల్లేశ్, చెరుకు లింగస్వామి, వరగంటి మహేందర్, ఉష్కాగుల శ్రీశైలం, పేరేపల్లి స్వామి, వరగంటి బోవయ్య, రాజపేట అశోక్, కాసుల వెంకటేశం, బొడిగె బాలకృష్ణ, బొంగు జంగయ్య, చెరుకు సత్యనారాయణ, తొర్పునూరి మల్లేశం, నర్సింహా, చెవగోని మహేశ్, మునుకుంట్ల ఎల్లయ్య, ఉష్కాగుల నాగరాజు పాల్గొన్నారు.

వలిగొండరూరల్: వలిగొండ మండలం గ్రామం మునగాల తుర్కపల్లి లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పల్సం స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు పలుసం మత్స్యగిరిగౌడ్, ఉపాధ్యక్షుడు శ్రీనుగౌడ్, కార్యదర్శి చంద్రమౌళి, నాయకులు పల్సం పాండరి, నరేందర్, రామచంద్రు, మల్లయ్య రమేష్, నర్సింహ పాల్గొన్నారు.

రామన్నపేట: బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అడుగుజాడల్లో నడువాలని గ్రామ గౌడ సంఘం సొసైటీ అధ్యక్షుడు కొన్నె అశోక్ గౌడ్ సూచించారు.మండలంలోని కక్కిరేణి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, గౌడసంఘం నాయకులు శిగ ఉప్పలయ్య, సైదులు, బూడిద భిక్షం, గుండాల మల్లేష్, కొన్నె రాజు, ఈదులకంటి శివకుమార్, గణేష్, పోలగోని రాజు, అనంతుల ప్రభాకర్, చిర్రబోయిన పర్వతాలు, సాగర్లనర్సింహ, వేములఅక్షిత, శివరాం తదితరులు పాల్గొన్నారు.

మండలానికి సహకార కేంద్ర బ్యాంకు మంజూరు పట్ల హర్షం

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సహకారంతో మండల కేంద్రంలో నూతనంగా నల్లగొండ జిల్లా సహకార కేంద్రబ్యాంక్ మంజూరు కావడం పట్ల బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ ఆ పార్టీ మండల నాయకులతో కలిసి హర్షం వ్యక్తం చేసి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం మండలకేంద్రంలోని ఆ పార్టీ మండల కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాపరిధి లో సహకార బ్యాంకులను పటిష్టం చేసి అభివృద్ధి పరిచిన ఘనత మహేందర్‌రెడ్డిదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటూ రైతులకు ఎంతో మేలు చేసిందని, ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు.రూ. 2లక్షల రుణమాఫీ అని చెప్పి ఇప్పటికి చాలా మంది రైతులకు రుణమాఫీ కానీ పరిస్థితులు ఉన్నాయని, ఇచ్చినా హామీ ప్రకారం అందరికీ రుణమాఫీ అమలు చేయకుంటే రానున్న రోజుల్లో పెద్దఎత్తున గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడ్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పంజాల వెంకటేష్‌గౌడ్,సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు లగ్గాని రమేష్ గౌడ్, పార్టీమహిళావిభాగంమండల అధ్యక్షురాలు సోలిపురం పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు మండల కోరే భిక్షపతి, నాతిరాజు, ఎండి అజీముద్దీన్, పరకాల నర్సయ, మాద సత్తయ్య పాల్గొన్నారు.



బోరుబావిలో పడి ఎద్దు మృతి

నవతెలంగాణ-అడ్డగూడూరు



మండల పరిధిలోని ఆజీంపేట గ్రామంలో ఆదివారం కాడి ఎద్దు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం...ఆజీంపేట గ్రామానికి చెందిన నోముల పిచ్చయ్య పత్తి చేనులో గుంటుక తోలి రోజువారీగా మేతకు తోలుకెళ్తుండగా దారి పక్కనే ఉన్న బావిలో ఎద్దు కాలు జారిపడి మృతి చెందిందని బాధిత రైతు బోరున విలపించాడు.ఎద్దు విలువ సుమారు రూ. 65000 ఉంటుందని ప్రభుత్వం నిరుపేద రైతును ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని బోగారం గ్రామానికి చెందిన చిరగోని సోమయ్య మంగమ్మల ద్వితీయ కుమారుడు ప్రవీణ్‌యాదవ్, ఉషల వివాహమహోత్సవానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు కూనూరు సాయి కుమార్‌గౌడ్ ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అంతటి మల్లేశంగౌడ్, పబ్బు ధనుంజయగౌడ్, కూనూరు రాజుగౌడ్, చిరగోని నవీన్‌యాదవ్, మెట్టు శ్రవణ్, గుంతకండ్ల గోవర్ధన్‌రెడ్డి, కూనూరు గోపాల్‌గౌడ్, జెల్లా గోపాల్, గంజి నాగ మల్లేశం, గోగు మహేష్, కూనూరు నవీన్ గౌడ్, తదితరులు ఉన్నారు.





బాల్య మిత్రునికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ ప్రాథమిక పాఠశాలలో 1993 ఎస్ఎస్‌సీ బ్యాచ్,బాల్య మిత్రుడు పోచాం బాలాజీ అనారోగ్య కారణంగా హైదరాబాద్‌లోని నాచారం ఇఎస్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో అతన్ని పరామర్శించి స్నేహితులు సేకరించిన రూ.66 వేల రూపాయలను ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాపోలు సుదర్శన్, పసల విజయ, బద్దం శ్రీధర్‌రెడ్డి, పోచం శ్రీను మేర్గు రాజశేఖర్, ఎలగందుల కిరణ్, వాసం ప్రసాద్, చందు, బత్తిని శ్రీను, కొంతం అంజయ్య, జిక్కి, కారంపూడి ఉపేందర్, పాల్గొన్నారు.

బియ్యం అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని తూముకుంట గ్రామానికి చెందిన భిక్షపతి అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం ఆ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండలఉపాధ్యక్షుడు మన్నెం నరేందర్‌రెడ్డి పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని నరేందర్‌రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం, శ్రీరాములు, ప్రవీణ్ రెడ్డి, నాగేష్, లక్ష్మణ్, సలీం, బాలనరసింహ, రాంరెడ్డి, పరుశరామ్, సురేష్, నవీన్, అరవింద్, వంశీ, తదితరు నాయకులు పాల్గొన్నారు.



కాట్రగడ్డ శ్రీనివాస్‌కు సన్మానం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్ఐగా పనిచేస్తున్న కాట్రగడ్డ శ్రీనివాస్ ఇండియన్ పోలీస్ మెడల్‌ను గోల్కొండ కోటలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదివారం మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం ఆధ్వర్యంలో శ్రీనివాస్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, అన్నమోని గోవిందరాజు, ఉడుగు మల్లేశ్‌గౌడ్, అమృతం వెంకటేశం, పోలోజు భాస్కరాచారి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట



మండలకేంద్రానికి చెందిన కొత్త లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబానికి ఆదివారం కాంగ్రెస్ నాయకులు రేగు సిద్దులు 50 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో సంగం మధు, ఎర్ర గోకుల నాగార్జున, ఎర్ర గోకుల కృష్ణ, చింతలకోటయ్య, పోచయ్య, శ్రీహరి, నవీన్, ఉపేందర్, చంద్రమౌళి, కృష్ణ,వెంకటేష, రామాచారి, సలీం,నర్సింగరావు,జహంగీర్, గుర్రం శ్రవణ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక మాఫియా... ఆఫ్‌లైన్ జోరు...!

- ఆన్‌లైన్ బేజార్
- బుక్ చేసుకున్న రాని ఇసుక
- నిలిచిపోయిన నిర్మాణాలు
- ఇబ్బందులు పడుతున్న గృహ నిర్మాణదారులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

గృహ నిర్మాణదారులకు పారదర్శకంగా అందించాల్సిన ఇసుక అక్రమ దారులు పడుతుంది. అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన అధికారులు ఆన్‌లైన్‌కు చెక్ పెట్టి ఆఫ్ లైన్‌కు సిగ్నల్ ఇచ్చారు. దీంతో సకాలంలో ఇసుక పొందాల్సిన గృహ నిర్మాణదారులకు ఇసుక అందకపోవడంతో పాటు డబ్బులు తిరిగి రాకపోవడంతో గృహ నిర్మాణాలు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు నెలలుగా ఇదే తంతు జరుగుతుంది.అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన అధికారులు చోద్యం చూడడంతో అనుమానాలకు తావిస్తోంది.

నిలిచిపోయిన ఆన్‌లైన్ ఇసుక రవాణా

మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేముల పల్లి మండలంలో ఉన్న రావులపెంట రీచ్ నుంచి మిర్యాలగూడ పట్టణం మండలంతో పాటు వేములపల్లి మండలంలోని నిర్మాణాలకు ఇసుక రవాణా చేస్తుంది. ఆన్‌లైన్ బుక్ చేసుకున్న వారికి రెండు మూడు రోజుల్లోనే ఇసుక అందించే వారు. కానీ గత రెండు నెలలుగా ఇసుక బుక్ చేసుకున్న వారికి ఇసుక సరఫరా చేయకపోవడంతో గృహ నిర్మాణదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రీచ్ పరిధిలో సుమారు 300 ట్రిప్పుల ఇసుక కోసం గృహ నిర్మాణ ధరలు ఎదురుచూస్తున్నారు. ప్రధానంగా రెండు నెలల కింద ఇసుక బుక్ చేసుకున్న సమయంలో కొన్ని రోజులు పాటు ఇసుక సక్రమంగా సరఫరా చేసిన ఆ తర్వాత వర్షాల కారణంగా ఇసుక రవాణా నిలిపివేశారు.మూసీ వాగులోకి ట్రాక్టర్లు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తొలుత అధికారులు చెప్పారు. అలా 20 రోజులపాటు ఇసుక సరఫరా నిలిపివేశారు. ఆ తర్వాత పోలం పనులు సాగుతున్నాయని డ్రైవర్లు రావడంలేదని రోజుకు 100 ట్రాక్టర్లు రావాల్సి ఉండగా కేవలం 10 ట్రాక్టర్లు మాత్రమే వస్తున్నాయని సాకు చెప్పారు. ఇప్పుడు కూలీలు రావడంలేదని ఎక్కువ మొత్తం అడుగుతున్నారని అలా తెలిస్తే ప్రభుత్వానికి మిగిలేది ఏమి ఉండదని అందుకే ఇసుక సరఫరా నిలిపివేశామని చెబుతున్నారు. గత నెల రోజులుగా ఇదే సాకు చెప్పి ఇసుక రవాణా నిలిపివేశారు. ఇంకా ఇప్పటికీ 300 ట్రిప్పుల వరకు గృహ నిర్మాణదారులకు ఇసుక సరఫరా చేయాల్సింది. రేపు మాకు వస్తుందని ఆశతో ఉన్న గృహ నిర్మాణదారులకు అధికార తీరువల్ల నిరాశ ఎదురవుతుంది. కనీసం చెల్లించిన డబ్బులైన తిరిగి ఇవ్వాలని బుకింగ్ దారులు మిర్యాలగూడ, నల్గొండ మైనింగ్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. డబ్బులు తిరిగి తిరిగి ఇవ్వాలంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆమోదం తర్వాత డబ్బులు వారి వారి ఖాతాలో జమ అవుతాయని అధికారులు చెబుతున్నారు కానీ ఈ ప్రాసెస్ జరగాలంటే కనీసం నెల రోజుల సమయం పడుతుంది. దీంతో ఇసుకరాక చెల్లించిన డబ్బులు తిరిగి రాక గృహ నిర్మాణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆఫ్‌లైన్‌లో జోరుగా ఇసుక రవాణా

ఆన్‌లైన్ చేసుకున్న వారికి మాత్రమే ఇసుక రవాణా చేయాల్సిన అధికారులు ఆఫ్‌లైన్‌కు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. ఆన్లైన్లో ఇసుక బుక్ చేసిన వారికి సరఫరా చేయకుండా ఆఫ్లైన్‌లో మాత్రం ఇసుకను జోరుగా రవాణకు అనుమతి ఇస్తున్నారు. ప్రతిరోజు రాయినిపాలెం రీచ్ నుండి పదుల సంఖ్యలో రాత్రి, తెల్లవారుజామున అక్రమంగా రవాణా చేస్తున్నారు. ట్రిప్పు ఇసుక 3600 నుంచి 5 వేల వరకు అమ్ముకుంటున్నారు. ఆన్లైన్ లో మాత్రం కేవలం 3400 వచ్చే ఇసుక అలా రాక పోవడంతో ఆఫ్ లైన్ లో అధిక డబ్బులు చెల్లించి ఇసుక తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.. ఇదేమని మైనింగ్, పోలీస్ అధికారులకు అడిగితే మాకు తెలియదు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఇసుక బుక్ చేసుకున్న వారికి ఆన్‌లైన్ ఇసుక రాక, చెల్లించిన డబ్బులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కూలీలు రావడం లేదు... అందుకే సరఫరా లేదు

జాకబ్ మైనింగ్-అధికారి

రావులపెంటర్ రీచ్‌కు కూలీలు రావడం లేదు గతంలో నిర్ణయించిన కూలిరేట్లే అమలులో ఉన్నాయి. కూలిరేట్లు పెంచాలని కూలీలు అడుగుతున్నారు. పెంచితే ప్రభుత్వానికి ఆదాయం పూర్తిగా తగ్గిపోతుంది.అందుకే కూలీ రేట్లు పెంచడం లేదు.దాని కారణంగా కూలీలు రాకపోవడంతో ఆన్లైన్‌లో ఇసుకబుక్ చేసుకున్న వారికి సకాలంలో ఇసుకను సరఫరా చేయలేకపోతున్నాం. ప్రస్తుతం ఆన్‌లైన్ బుకింగ్ నిలిపివేశాం.ఇసుక బుక్ చేసుకున్న వారికి తిరిగి డబ్బులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం.



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం అందరికీ ఆదర్శం

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

బడుగు, పేద, బహుజనుల అభ్యున్నతి కోసం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన పోరాటం అందరికీ ఆదర్శమని, ఆచరణీయమని కలెక్టర్ హనుమంతు కె.జెండగే అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374 వ జయంతి వేడుకలలో ఆయన పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆ కాలంలోనే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేదలు, బడుగు, బలహీనుల కోసం చేసిన పోరాటాలు, సంస్కరణలను అందరూ ఆదర్శంగా తీసుకొని ఆచరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి సైదులు, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ, జిల్లాగౌడ సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణగౌడ్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, వివిధ బీసీ సంఘాల, సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి రూ.1.57 లక్షలు అందజేత

నవతెలంగాణ-నూతనకల్



మండల కేంద్రానికి చెందిన బోయిళ్ళ చంద్రశేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. మృతుని భార్య, ఇద్దరు కుమారుల ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న బాల్య మిత్రులు, క్రీడా, ఉద్యోగ, విద్యావంతుల సంఘాలు, వాలీబాల్, క్రికెట్ క్రీడాకారులు, స్ఫూర్తి యూత్, ప్రతినిధులు మృతుని కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రూ. 1.57 లక్షలు ఆర్థికసాయం అందించారు. మృతుని కుమారుల ఉన్నతికి తమవంతు సాయమందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైమద్, వీరన్న, శ్రీనివాస్ రెడ్డి, వాసుదేవ్, వీరారెడ్డి, సుధాకర్, శ్రీనివాస్, లాతీఫ్, ఫరీద్, ప్రసాద్, కిషన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వసతులకు నోచుకోని విద్యుత్ సబ్‌స్టేషన్...!

- కంపచెట్ల, పచ్చి గడ్డితో నిండి పోయిన ఆవరణ
- దడ పుట్టిస్తున్న దోమలు
- రాత్రి వేళ సంచరిస్తున్న పాములు
- భయం భయంగా డ్యూటీలు చేస్తున్న ఆపరేటర్లు



నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూరమండలంలో పులిచర్ల, వెల్మగూడెం, పొట్టిచెలిమ, పర్వేదుల, కొత్తలూరు, గ్రామాల్లోకి విద్యుత్ సబ్‌స్టేషన్లు వున్నాయి. అందులో అతి పెద్ద 05 ఎకరాల విస్తీర్ణంలో పెద్దవూర మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం లో నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కుందూరు జానారెడ్డి వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేస్తున్న సమయంలో ఈ సబ్ స్టేషన్ 29-04-1984 లో 33/11కేవి సబ్ స్టేషన్ 40 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశారు.ఆతరువాత 1996 లో ఆపరేటర్లు వుండేదుకు మరియు కంట్రోల్ రూము, సెక్షన్ ఆఫీస్ ఏర్పాటు చేశారు. ఇప్పటికీ 28 ఏళ్ళు దాటింది. మళ్ళీ కొత్త కంట్రోల్ రూమ్, సెక్షన్ ఆఫీస్ ఏర్పాటు చేయక పోవడం తో అవి శిధిలావస్తకు చేరాయి. వర్షంవస్తే రూముల్లోనీళ్ల చేరుతాయి.

పనిచేస్తున్న సిబ్బంది

పెద్దవూర సబ్‌స్టేషన్‌లో మొత్తం 20 మంది సిబ్బంది పని చేస్తున్నారు. ఒక ఏఈ, సబ్ ఇంజనీరు, ఇద్దరు లైన్‌ఇన్‌స్పెక్టర్, లైన్‌మెన్లు 07 గురు, జూనియర్ లైన్‌మెన్లు 07,ఆపరేటర్లు 03 పని చేస్తున్నారు.అయితే ఈ సబ్‌స్టేషన్లలో ఆపరేటర్లకు కనీస సౌకర్యాలు లేవు. మండలకేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో అరకొర వసతులతో సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు.ఉన్నత స్థాయి విద్యుత్ అధికారులు తనిఖీ నిర్వహిస్తున్నారే తప్ప సబ్‌స్టేషన్‌కు మౌలికవసతులైన మంచినీరు, మరుగుదొడ్లు,విద్యుత్ సిబ్బందికి విశ్రాంతి గదులు లేవు.కనీసం మరుగుదొడ్లు, మూత్రశాలలు కూడా లేకపోవడం శోచనీయం.సబ్ స్టేషన్ ఆవరణలో వందలాది పెద్ద పెద్ద కంప చెట్లు, పిచ్చి మొక్కలు, పెరిగి దోమలతో దడ పుట్టిస్తున్నాయి. రాత్రి వేళలో పాములు కూడా సంచారిస్తున్నాయని ఆపరేటర్లు మొర పెట్టుకుంటున్నారు. అయినా ఎవరు పట్టించుకోవడం లేదు. రాత్రి వేల ఆపరేటర్లకు ఏదైనా జరిగితే దిక్కెవరు. ఈ విషయం పైస్థాయి విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకపోయిందని తెలుస్తోంది. సబ్‌స్టేషన్‌లో సరైనవసతులు లేకపోవడం వల్ల విద్యుత్ శాఖ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,రాత్రి సమయంలో విష సర్పాలు, తేళ్ళ, వస్తున్నాయని ఆపరేటర్లు ఉపేందర్, గౌసు, యాదయ్యలు పేర్కొన్నారు. రాత్రి వేల కంప చెట్లనుంచి పాములు, తేళ్ల తిరుగుతున్నాయని చాలా సార్లు కనిపించాయని దాంతో భయబ్రాంతులకు గురవుతున్నామని అక్కడి సిబ్బంది చెపుతున్నారు.మండలంలో విద్యుత్ సిబ్బంది ఫుల్‌గా ఉన్న వసతులు మాత్రం నిల్ అని అవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఉన్నతస్థాయి విద్యుత్ అధికారులు పట్టించుకుని తగిన వసతులు కల్పించాలని విద్యుత్ సిబ్బంది, ఆపరేటర్లు కోరుతున్నారు.

ఘనంగా బోనాల పండుగ



నవతెలంగాణ-కోదాడరూరల్

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను పట్టణ వాసులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తలపై బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా తరలి వెళ్లి ముత్యాలమ్మ తల్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేసి అమ్మవారికి నైవేద్యం, చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో వర్షాలు బాగా కురిసి చెరువుల నుండి పాడిపంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులను కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అమ్మవారిని మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, పీసీసీ డెలిగేట్ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రమాదేవి, స్థానిక కౌన్సిలర్ షాబుద్దీన్, పుర ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొలనుపాకలో పశువైద్యుని ప్రాధాన్యత తెలిపే శిల్పం



నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో పురాతనమైన శిల్పాలలో పశువైద్యం సూచించే చిత్రాలు ఆదివారం వెలుగుచూశాయి.మహాభారత కాలంలో నకుల సహదేవులు గుర్రాలు,పశువులకు వైద్యం అందించినట్లు చరిత్ర చెబుతుంది.గతంలో వెలుగు చూసిన కడప జిల్లాలోని వెల్లటూరు గ్రామంలో పశు వైద్యానికి సంబంధించిన శాసనంలో సహదేవుని ప్రస్తావన ఉంది.తాజాగా డిస్కవరీ మ్యాన్‌రెడ్డి రత్నాకర్‌రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాకలో పశువైద్యానికి సంబంధించిన అరుదైన శిల్పాన్ని గుర్తించారు. కొలనుపాక ఒక వనదుర్గం.పక్కనుండి నిరంతరాయంగా ఒక వాగు ప్రవహిస్తుంది.రాష్ట్రకూటులు, చాళుక్యులకాలంలో గొప్ప ప్రాభవాన్ని సంతరించుకుంది. ఏనుగులు, గుర్రాలతో పాటు పశుసంపద సమృద్ధిగా ఉండేది.యుద్ధ సమయంలో గాయపడిన వాటికి ఆయుర్వేద వైద్యం అందించడానికి అశ్వఆయుర్వేదం, హస్తి ఆయుర్వేదం ఉంది. గతంలో పరిశోధకుడు గ్రామంలోని సోమేశ్వరాలయంలోని నంది మండపంలో అరుగు మీద ఆయుర్వేద వైద్యం కోసం మూలికలను నూరగా ఏర్పడిన రోళ్లను పదుల సంఖ్యలో గుర్తించారు.వైద్యానికి సరిపడా నీటిని అందించడానికి పక్కనే కొలను, విశాలమైన చెరువు ఉండటం విశేషం.తాజాగా మనుషులతో పాటు,పశువులకు సైతం వైద్యం అందించినట్లు తెలిపే శిల్పాన్ని సోమేశ్వరాలయంలో గుర్తించారు. సోమేశ్వరాలయం నంది మండపంలో ఆలయ ద్వారానికి ఎడమవైపు పశువైద్యుని శిల్పం ఉంది.తోక పైకెత్తిన పశువు మలద్వారంలో వైద్యుడు ఎడమచేతిని పెట్టి వైద్య పరీక్షలు చేస్తున్నాడు. ఆవులు, ఎద్దులకు లోపల పేగులు ముడిపడటం, పేడ వేయడంలో ఇబ్బందులు మొదలైన సమస్యలు ఉన్నప్పుడు , ఆవులకైతే గర్భం దాల్చిన విషయం తెలుసుకోవడానికి మల ద్వారంలో చేయి పెట్టి తెలుసుకోవడం సాధారణంగా జరుగుతుంది. మూగజీవాలకు వైద్య సేవలు అందించే ఈ శిల్పంతో పాటు ఆవు పాలిస్తున్న శిల్పం మ్యూజియం ప్రాంగణం గోడలో ఉంది.నాటి పాలకులు పశువైద్యులకిచ్చిన గౌరవ మర్యాదలతో పాటు, మూగ జీవాలపట్ల దయతో వ్యవహరించడం,పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం పాటుపడినట్లు తెలుస్తున్నది.అనేక రాజవంశాల చారిత్రిక ఆధారాలు ఉన్న కొలనుపాక చరిత్రను తెలుసుకోవడానికి పురావస్తు శాఖ ఒక పుస్తకం తేవాల్సి ఉంది.పర్యాటకుల కోసం ఒక గైడ్‌ను నియమించాలని పరిశోధకుడు కోరారు.



అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కలకత్తా నగరంలో ఆర్జిగర్ ప్రభుత్వ ఆస్పత్రి, మెడికల్ కాలేజ్లో పనిచేస్తున్న మహిళా జూనియర్ డాక్టర్ పై అమానుషంగా లైంగికదాడికి పాల్పడి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో మీనా ఇంజనీరింగ్, నర్సింగ్ కాలేజ్ వద్ద విద్యార్థులతో కలిసి డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కలకత్తాలో ట్రైనీ డాక్టర్‌ను అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశంలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించడంలో పాలక ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గూడా నాగేంద్రప్రసాద్, పల్లా భిక్షం, పట్టణ అధ్యక్షులు వదుద్, నాయకులు నాగేశ్వరరావు, సరిత, జ్యోతి, నాగమణి, స్వరూప, క్రాంతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సట్టు కనకయ్య ఆకస్మిక మృతి

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండల కేంద్రానికి చెందిన మదర్‌డెయిరీ పరిధిలోని బొందుగుల మినీ మిల్క్ సెంటర్ ప్లాంట్‌మెకానిక్,, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సట్టు తిరుమలేశ తమ్ముడు కనికేష్(42) శనివారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. రెండు రోజుల నుండి జ్వరంతో బాధపడుతున్న కనకేష్‌కు అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో పాటు గుండెపోటు వచ్చింది. దీంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా సట్టు కనికేష్ మృతి చెందారు. కనకేష్ ఆకస్మిక మృతి పట్ల బంధువులు, కుటుంబ సభ్యులు, మదర్‌డెయిరీ సిబ్బంది ఉద్యోగులు, స్నేహితులు ఆప్తులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. అంత్యక్రియల కోసం మదర్ డైరీ నుండి పదివేల రూపాయలు సాయం అందించారు. టెస్కాబ్ మాజీ వైస్‌చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్‌గౌడ్, కాంగ్రెస్ రాజపేట మండల అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, అన్ని పార్టీల నాయకులు,జర్నలిస్టులు కనకేశ తోటి 1995 - 96 ఎస్. ఎస్‌సీ బ్యాచ్ స్నేహితులు కూడా మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు మనోధైర్యం ఇచ్చారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి,బూడిద భిక్షమయ్య గౌడ్ ఇతర పార్టీల నాయకులు ఫోన్ ద్వారా సంతాపం తెలిపారు.

తక్షణసాయం రూ.10,000 అందజేసిన మదర్‌డెయిరీ ఎండి కృష్ణ, డైరెక్టర్లు

మదర్‌డెయిరీ పరిధిలోని బొందుగుల మినీ చిల్లింగ్ సెంటర్ ప్లాంట్ మెకానిక్ సట్టు తిరుమలేశ మృతిచెందగా ఆదివారం దహన సంస్కారాల నిమిత్తం అత్యవసరంగా మద్దర్‌డెయిరీ నుండి రూ.10వేలు మంజూరు చేసి ఎండి కృష్ణ, డైరెక్టర్లు చింతలపూరి వెంకట్ రామ్‌రెడ్డి, గొల్లపల్లి రామ్‌రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మదర్‌డెయిరీ ఎండి.కృష్ణ, మదర్ డైరెక్టర్లు గొల్లపల్లి రాంరెడ్డి, చింతలపూరి వెంకట్రాంరెడ్డి, రాజపేట ఎంసీసీ మేనేజర్ శేఖర్, బొందుగుల మేనేజర్ కిషన్, రాజపేట సిబ్బంది భాస్కర్, రాములు, రమేష్, సత్యనారాయణ, శ్రీధర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాజపేట పాల సొసైటీ చైర్మెన్ సందిల భాస్కర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

భూ సంబంధిత సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలో పేరుకుపోయిన భూ సంబంధిత సమస్య పరిష్కలు, పరిష్కరించాలని మండలంలోని పలు గ్రామాల భూ బాధితులు రెవెన్యూ అధికారులను కోరుతున్నారు.ఆలేరు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిప్పిచ్చుకుంటున్నారని ఆరోపిస్తున్నారు.ధరణి ద్వారా పెండింగ్ మోటిషన్లకు ఎకరానికి 3000 రూపాయల చొప్పున మీ సేవలో ఆన్లైన్ ద్వారా భూ సమస్య పరిష్కరించుకునేందుకు బాధిత రైతు, భూ యజమాని చెల్లించినప్పటికీ పెండింగ్ మొటేషన్లు, మిస్సింగ్ సర్వే నెంబర్లు, పౌతీలు ఇతర దరఖాస్తులు పరిష్కరించబడడం లేదని బాధితులు వాపోతున్నారు. లేట్ డెత్తులు, లేట్ బర్త్ , లేట్ జనన మరణ ధ్రువీకరణ పత్రాలు కాలంలో అందకపోవడంతో తహసిల్దార్ కార్యాలయం ముందు బాధితులు తిరుగుతున్నారు. మండలం పూర్తిగా గ్రామీణ ప్రాంతం కావడంతో ప్రజలు వ్యవసాయ పనులపైనే ఆధారపడి ఉంటారు. వ్యవసాయ ఇతర పనులు వదిలేసుకొని తాసిల్దార్ కార్యాలయం ముందు చుట్టూ తిరగాల్సి వస్తుందని బాధితులు వాపోతున్నారు. ఆన్లైన్ దరఖాస్తు కొరకు ఒక్కో మిస్సింగ్ సర్వే నెంబర్ కు వెయ్యి రూపాయల నుండి 1100 రూపాయల వరకు ఖర్చు అవుతుంది. దరఖాస్తు కి, పేర్ల తప్పులకు, భూమి ఓలు లో ఉన్నవాటికి, ప్రతి సమస్య ని ధరణి ద్వారా ఆన్లైన్లో పరిష్కరించక పోగా, రిజెక్ట్ కొడుతుండడంతో దరఖాస్తుదారుల గోస వర్ణనాతీతం. ఉదాహరణకు ఆలేరు మండలంలోని పలు గ్రామాల నుండి 100 దరఖాస్తులు వస్తే, చిన్న చిన్న కారణాలతో అధిక స్థాయిలో దరఖాస్తులు తిరస్కరించబడుతున్నాయని . సంబంధిత సమస్యలు పరిష్కరించబడడం లేదని రాఘవపురం చెందిన రైతులు వాపోయారు. రికార్డులలో పారదర్శత కొరకు అధికారులు తిరస్కరణకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది. పక్కాగా భూమికి అన్ని పత్రాలు ఉంటే, ధరణిలో తిరస్కరణ ఉండదని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.




కురుమ మఠం అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామాలలో ప్రాచీన కాలం నుండి వస్తున్న మఠాలలో ఒకటైన కుర్మ మఠం అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని, కొలనుపాక కురుమమఠం అభివృద్ధి కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు.మండలంలోని కొలనూాక గ్రామంలో ఆదివారం కురుమసంఘం సభ్యులు మఠాన్ని సందర్శించారు. కురుమసంఘ మఠం అభివృద్ధి కొరకు ప్రభుత్వ విప్ ఐలయ్య చొరవ చూపుతూ అభివృద్ధి కొరకు నిధులు మంజూరయ్యేలా కృషి చేయాలన్నారు. మఠం అభివృద్ధికి చేపట్టాల్సిన పనుల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో కురుమసంఘం సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడిలో మహిళకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-అడ్డగూడూరు



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఆదివారం పిచ్చి కుక్కదాడిలో బొమ్మగాని ఎల్లమ్మకు తీవ్రంగా గాయాలు కాగా చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. అలాగే మహిళను కరవడమే కాకుండా పాడిగేదలను కూడా కరిచింది.వెంటనే గ్రామస్తులు పిచ్చి కుక్కను వెంబడించి చంపి వేశారు.

ఆలేరు పట్టణంలో రక్షాబంధన్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతకింది కీర్తి ఆధ్వర్యంలో ఆదివారం రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ సభ్యులకు రాఖీలు కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నంద గంగేష్, జిల్లా అధికార



ప్రతినిధి తునికి దశరథ ,పట్టణ ఉపాధ్యక్షులు అయిలి సందీప్, పట్టణ కార్యదర్శి సుంకరి సృజన్, సదానందం ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు సుక్క రాజు, సీనియర్ నాయకులు మల్రెడ్డి నర్సింహారెడ్డి, పగడాల శ్రీనివాస్,మహిళా మోర్చా నాయకురాలు శైలజ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగకు సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి



ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పుపట్ల.. మందకృష్ణ మాదిగని ఆదివారం తిరుమలగిరి మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు హైదరాబాదులో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న, ఎం ఈ ఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల సోమయ్య,ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మొల్క పూరి రాంబాబు, ఎమ్మెస్ పి సూర్యాపేట జిల్లా కమిటీ నాయకులు ఇటుకల నాగరాజు, ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

- మేజర్ల కింద భూములకు సాగునీరందించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం సాయంత్రం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో ఇంకా చాలామందికి రుణమాఫీ కాలేదని వారందరి కోసం ప్రభుత్వం 5000 కోట్ల రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేసిందని చెప్పారు.అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడుదలగా రెండు నెలలలో రుణమాఫీ చేసిందని తెలిపారు మొదట జూలై 18న 11 లక్షల 193 మంది రైతులకు 6099 కోట్లు తో లక్ష లోపు రుణమాఫీ చేశారని చెప్పారు.ఆగస్టు 15న రూ.2 లక్షలు ఉన్నవారికి 18 వేల కోట్లతో రుణమాఫీ చేశారని తెలిపారు. ఇంకో ఐదు వేల కోట్ల రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేశారన్నారు.మొత్తంగా రూ.35 వేల కోట్లు రుణమాఫీ చేసినట్టు తెలిపారు.అర్హత కలిగిన రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేసి ఆదుకోవాలని కోరారు.పదేండ్ల కాలంలో తెలంగాణ బీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు దఫాలుగా రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు.మొదటి ప్రభుత్వంలో 2014 2018 వరకు నాలుగు దఫాలుగా రూ.16 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని, రెండోసారి ప్రభుత్వంలో 2019 2023 వరకు రూ.19 వేల కోట్లు రుణమాఫీ చేసినట్టు తెలిపారు. రుణమాఫీపై బీఆర్ఎస్ నాయకులు మాట్లాడే అర్హత లేదని చెప్పారు. నాగార్జునసాగర్ ఎడమకాల ఆయకట్టు మేజరైన వజీరాబాద్ ములకల కాలువ కిష్టాపురం పరిధిలో కింది భూములకు సాగునీరందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాలువలలో కంపచెట్లు పిచ్చిముక్కలు వ్యర్థ పదార్థాలు నిండి ఉండడం వల్ల కింది వరకు నీళ్లు పారడం లేదని దాని ఫలితంగా కింది పంట పొలాలకు నిరందాక రైతు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కాలువలలో వెంటనే పూడిక తీసి కింది వరకు పంట పొలాలకు నీరు అందించాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవినాయక్,డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి,భావండ్ల పాండు, పరుశరాములు, వినోద్‌నాయక్, తిరుపతి రామ్మూర్తి, నాయకులు కృపాకర్‌రెడ్డి, పిల్లుట్ల సైదులు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కలకత్తాలో డాక్టర్‌ను హత్య చేసిన నిందితులను శిక్షించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

డాక్టర్‌ను అతిదారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఆలేరు మండలకేంద్రంలో ఆదివారం సీపీఐ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యులు బస్టాండ్ చౌరస్తా వద్ద ప్లకార్డులు చేతబూని నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు చెక్క వెంకటేశ్, కొల్లూరి రాజయ్య, మాటూరి జానమ్మ,



ఆలేరు టౌన్

చావడబోయిన కనకయ్య, గొట్టిపావుల శ్రీనివాసరాజ్, బొడ్డు ఆంజనేయులు ,నమిలి సామి తెడ్డు ఆంజనేయులు, బలరాం, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిఅర్బన్ : కలకత్తాలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం చేసిన దుండ గులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడ బోయిన మమత అన్నారు. ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు చింతల శివ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో రోజురోజు ఆడపిల్లలపైన అత్యాచారాలు ఎక్కువవుతు న్నాయన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కూకుట్ల శివాని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వేముల నాగరాజు, కాసుల నరేష్ ,గంగాదేవి సాయి, ఈర్ల రాహుల్, ఉదయ్, శ్రీనివాస్, భవ్య ,నరేందర్ పాల్గొన్నారు.

రాజపేట: మండలకేంద్రంలో శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో మోత్కుపల్లి నవీన్‌కుమార్, ఎంఈఎఫ్ జిల్లా ఇన్‌చార్జి ఇంజ మహేష్ మాదిగ, మండల నాయకులు సమ్మయ్య, భిక్షపతి, నరేష్, గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు చింతల రవి, ఠాకూర్, కిషన్‌సింగ్, దివాకర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : పట్టణంలోని అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద సీపీఐ మండల,పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, జిల్లా నాయకులు బబ్బూరి శ్రీధర్,పార్టీ మండల కార్యదర్శి కళ్ళేపల్లి మహేందర్,సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబొయిన పెంటయ్య,సీపీఐ పట్టణ కార్యదర్శి



భువనగిరిఅర్బన్

గోపగాని రాజు,బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పాకాలపాటి రాజు,గీత పనివారల సంఘం మండల అధ్యక్షులు గుండు



యాదగిరిగుట్ట..

వెంకటేష్,పి.మహేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి వికలాంగుల భవనంలో జరిగిన వికలాంగుల హక్కులపోరాట సమితి ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి సీనియర్ నాయకులు శ్రీరామదాసు వెంకటాచారి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిధి గా వికలాంగుల హక్కులపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్యవచ్చి మాట్లాడుతూ ఎన్నికల కాలంలో తెలంగాణ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళకు,బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు రూ.4016, వికలాంగులకు 6016 రూపాయలు



పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడిచినా సీఎం రేవంత్‌రెడ్డి ఇంతవరకు పెన్షన్ ఎప్పుడు ఇస్తారు అనేది స్పష్టత ఇవ్వడం లేదన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిసెంబర్ 9 నుండి ఇస్తానన్న పెంచిన పెన్షన్ ఇవ్వాలని, డిమాండ్ చేశారు. అలాగే బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని. మిగిలిన మూడు లక్షల మందికి పెన్షన్ వెంటనే కొత్త పెన్షన్ మంజూరు చేయాలని, ఆగస్టు 28వ తేదీ వికలాంగుల హక్కుల పోరాట దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో భారీ సమావేశం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీరామదాసు వెంకటాచారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరిక శ్రీనివాసులు. మహిళా అధ్యక్షురాలు చైతన్యరెడ్డి,రామేశ్వరి,జెల్లా నర్సింహాగౌడ్, పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరనికి అపూర్వ స్పందన

నవతెలంగాణ-పెద్దవూర



నాగార్జునసాగర్ నాట్‌కో ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని చలకుర్తి జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత కంటి మెగా వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఈ శిబిరం ప్రముఖనేత్ర వైద్యవిజ్ఞాన సంస్థ ఎల్వీ ప్రసాద్ సాంకేతిక సహకారంతో ఉచిత కంటి పరీక్షలు చేసి, తదుపరి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి కంటి అద్దాలు,మందులు ఇచ్చారు.ఈ శిబిరానికి చలకుర్తి, పర్వేదుల, పెద్దవూర, తుంగతుర్తి చుట్టు పక్కల గ్రామాలనుంచి కంటి రోగులు భారీగా తరలి వచ్చారు. 350 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు.అందులో 27 మందికి ఆపరేషన్లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తుమ్మలపల్లి లలిత వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోదాల నారాయణరెడ్డి, నాట్కో ట్రస్ట్ సిబ్బంది డాక్టర్ మురళీధర్, నాట్కో ట్రస్ట్ ప్రతినిధి జీఎల్ఎస్‌రావు, నేత్ర వైద్యవిజ్ఞాన సంస్థ కోఆర్డినేటర్లు మల్లేష్,ఎల్వీ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తింపు లేదని కాంగ్రెస్ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-మిర్యాలగూడ



పార్టీలో తనకు గుర్తింపు ఇవ్వడం లేదని కాంగ్రెస్ కార్యకర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం అర్ధరాత్రి పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న భగవాన్(45) ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.ఆదివారం ఆ కాలనీలో ముత్యాలమ్మ పండుగ,బోనాల పండుగ జరుపుకుంటున్న సందర్భంలో కాలనీలో కాంగ్రెస్ కార్యకర్తలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.శనివారం అర్ధరాత్రి ఫ్లెక్సీలు కడుతుండగా అక్కడికి వచ్చిన భగవాన్ ఫ్లెక్సీలో తన ఫొటో లేదని నాయకులను ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో మొదటి నుంచి పనిచేస్తున్నానని, జెండా మోసిన కార్యకర్తలను కాదని, పార్టీలో కొత్తగా చేరిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపిస్తూ ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు పెట్టుకున్నాడు. అక్కడే ఉన్న కార్యకర్తలు వెంటనే భగవాన్‌ను ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. భగవాన్ శరీరం 40 శాతం వరకు కాలినట్లు వైద్యులు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు.కాగా అంతకుముందు ఇంట్లో భార్యతో గొడవపడి బయటికి వచ్చాడని పలువురు పేర్కొంటున్నారు.

ఉపాధి హామీ పనుల ఆడిట్ నిర్వహిస్తున్న అధికారులు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఉపాధి హామీ పనులపై ఆడిట్ నిర్వహిస్తున్నట్లు డి ఆర్ పి సురేష్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల కు కొంతమందికి అకౌంట్లో నగదు జమ కాలేదు అని ఆయన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. గణపవరం గ్రామంలో 21 తేదీన గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దానిలో ఎటువంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకుని రావాలని తెలిపారు. మండలంలో 11 గ్రామపంచాయతీలో ఆడిట్ నడుస్తుంది. 21వ తేదీ తర్వాత మిగతా గ్రామపంచాయతీలో ఆడిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారివెంట డిఆర్పీలు మాధురి, క్రిష్ణేశ్వరి తదితరులు పాల్గొన్నారు .

బహుజన వీరునికి ఘనమైన నివాళి

నవ తెలంగాణ-గరిడేపల్లి

మండలం పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల సైదయ్య అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్నకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ సర్వాయి పాపన్న 18 ఆగస్టు 1650 సంవత్సరంలో జనగామ జిల్లా కిలాసాపూర్ జన్మించారు పాపన్న అప్పటి మొగల్ పాలనలో అవహేళన లు దౌర్జన్యాలు సైనికులు చేసేవారు దానికి వ్యతిరేకంగా పాపన్న తన స్నేహితులతో కలిసి సైన్యాన్ని ఏర్పాటు చేశారు స్థానిక దొరలు జమీందారులు మొగల్ సైనికులపై పాపన్న సైన్యం దాడి చేశారు అదేవిధంగా పాపన్నకిలాసపూర్ నుంచి భువనగిరి కోట జయించి గోల్కొండ కోటను పరిపాలించడం జరిగింది పాపన్న చరిత్రలో నిలిచాడు అని అన్నారు అదేవిధంగా సర్వాయి పాపన్న పేరును జనగామ జిల్లాకు పెట్టాలని ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహాన్ని పెట్టాలని అన్నారు గీత కార్మికుల కోసం ప్రభుత్వం సేఫ్టీ మోకులు అందరికీ ఇచ్చి ప్రమాదాల నుంచి కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లెపల్లి శ్రీనివాస్ పెండెం ధనమూర్తి అమరగాని సైదులు గుండు రాంబాబు గుండు వీరబాబు బొల్లెపల్లి రామనాథం గుండు వీరబాబు చింతకాయల సైదులు బాదే నరసయ్య చెనగాని పురుషోత్తం తెలబాటి అంజయ్య అమరగాని బక్కయ్య నర్సింగ్ వీరాంజి తదితరులు పాల్గొన్నారు



పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

2006 ఆగస్టు 18న మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌పై మావోయిస్టులు (నక్సలైట్లు) చేసిన దాడిలో ఎస్ఐ చాంద్‌పాషా ఏఎస్ఐ మొయినుద్దీన్,హోంగార్డు లింగయ్య మృతి చెందారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల చిత్రపటాలకు స్థానిక ఎస్ఐ కృష్ణయ్య పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు, పోలీసు అధికారులు రామచందర్,ఆంజనేయులు, నాయకులు అంజిరెడ్డి, నర్సిరెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గోడ కూలి బాలుడు మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

చెరువు అలుగుపై ఉన్న కల్వర్టు మీద నిర్మించిన ఇంటి ప్రహరీ గోడ కూలి రెండేళ్ళ బాలుడు మృతి చెందగా అతని సోదరునికి తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం మండల పరిధిలోని నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయ సమీపంలో చోటు చేసుకుంది. ఆలయం పక్కన ఉన్న షాపుల వారు చౌట చెరువు నుండి వచ్చే వాగు మీద చిన్న కల్వర్టులు నిర్మించి వాటిపై ఇళ్లు కట్టుకొని షాపులు నిర్వహించుకొంటున్నారు. ఇదే గ్రామానికి చెందిన బిజిగే అనిత గుడి పక్కన ఉన్న అలుగుపై కల్వర్టు కట్టి ఇల్లు నిర్మించుకొన్నది. ఇటీవల ఆ ఇంటికి ప్రహరీ గోడ నిర్మించుకుంది. అదే ఇంటి పక్కన తుమ్మల పెంపహాడ్‌కు చెందిన పోరేండ్ల రామస్వామి గత కొంత కాలంగా ఇల్లు కట్టుకొని షాప్ నడుపుకొంటున్నాడు. అనిత కట్టిన గోడ నిర్మాణంలో నాణ్యత లేక పోవడంతో గోడ కూలి పక్కన తమ ఇంట్లో ఆడుకుంటున్న పోరేండ్ల రామస్వామి ఇద్దరు కుమారులపై పడడంతో చిన్న కుమారుడు హిమాన్స్(2) అక్కడికక్కడే మృతి చెందగా పెద్ద కుమారుడు దేవాన్స్‌కు తీవ్ర గాయాలయ్యాయి. 108లో సూర్యాపేట హాస్పటల్ కు తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. మృతి చెందిన బాలుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పటల్ కు తరలించారు. నాణ్యత లేని గోడ నిర్మాణం చేయడం వలన ఆ గోడ కూలి ప్రమాదం జరిగిందంటూ మృతుడు హిమాన్స్ తల్లి పోరేండ్ల సరిత పోలిసులకు పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.



ఆదికారుల నిర్లక్ష్యంతో అక్రమ నిర్మాణాలు

దండు మైసమ్మ ఆలయ వద్ద సర్వేనెంబర్ 323లో ప్రభుత్వ భూమి ఉన్నది ఆ భూమిని అధికారులు నిర్లక్ష్యం చేయడంతో ఇష్టానుసారంగా ఆక్రమించుకొని ఇల్లు నిర్మించుకుంటున్నారు. ఆదివారం జరిగిన గోడకూలిన ప్రమాదం 323 సర్వే నెంబర్లు ఉన్న భూమి కొందరు ఆక్రమించుకొని ఇల్లు షాపులు నిర్మించిన ప్రదేశంలోనే జరిగింది. గతంలో పని చేసిన తహసిల్దార్ ఈ భూమికి పట్టా ఇవ్వడంతో ఇష్టాను సారంగా కొనుగోలు చేసి నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయమై స్థానికులు ఎన్ని సార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకకోక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో సీసీ కెమెరాలు ప్రారంభం

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కొండగడపలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో దాత అంబంటి రాధానాగరాజుగౌడ్ కలిసి రూ. 50,000 విలువచేసే సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ సీసీ కెమెరాలను మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనర్సింహారెడ్డి, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లెంకల సుజాత వేణు, కౌన్సిలర్ ఎర్రవెల్లి మల్లమ్మ యాదయ్య, సుధాకర్ రెడ్డి, అధ్యక్షులు కృష్ణమూర్తి, గుడి పూజారి గ్రామ పెద్దలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు యలగందుల కృష్ణమూర్తి మాతృమూర్తి యలగందుల లక్ష్మమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని పద్మానగర్‌లో ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండలంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నార్కెట్‌పల్లి పట్టణానికి చెందిన దోసపాటి ప్రసాద్ సోదరుడి కుమార్తె వివాహానికి, మండల పరిధిలోని షాపల్లి గ్రామానికి చెందిన బాషపాక పాపయ్య కుమార్తె వివాహానికి నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన బెల్లి వెంకటేశ్వర్లు కుమారుడి వివాహానికి హాజరై.నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, పట్టణ అధ్యక్షులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్దీపన పాఠశాలలో మొక్కలు నాటిన యువత

నవతెలంగాణ-నకిరేకల్



అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో పట్టణంలోని ఉద్దీపన పాఠశాలలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి యువత జిల్లా కార్యదర్శి దుప్పలపల్లి వెంకన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పగిల్ల వెంకన్న, యాసారపు సతీష్, చిరంజీవి యువత ప్రతినిధులు పాల్గొన్నారు.

సత్సంగ్ కేంద్రం రెండవ వార్షికోత్సవం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల పట్టణంలోని సత్సంగ్ కేంద్రంలో రెండవ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఠాగూర్ అనుకూల చంద్రులకు నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ బాసూరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తోటివారిని ప్రేమించాలని ప్రేమతోనే సత్సంబంధాలు ఏర్పడతాయని ప్రేమ గుణాలను కలిగి ఉండాలని ఠాకూర్ అనుకూల చంద్రులు తెలిపారన్నారు. తెలంగాణలో రెండవ పెద్ద సత్సంగం ఆశ్రమం చిట్యాలలో ఉన్నదని ప్రతి ఒక్కరు వారం వారం వచ్చి ఠాగూర్ అనుకూల చంద్రుల ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రావు, డాక్టర్ రాంనిరంజన్, తాపేంద్ర శర్మ ఈశ్వర్ మహారాణా, సంజయ్ సేనాపతి, బూరుగు దశరథ, శీలా రమేష్, పోలా పెద్దయ్య, పోలా యాదగిరి, ప్రదీప్ ముదలి, జ్యోతి రంజన్ సత్పతి భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా బోనాల పండుగ వేడుకలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ మండల కేంద్రంలోని ఖాజీ రామారం, అల్లిగూడెం, శేషమ్మగూడెం గ్రామాల్లో ముత్యాలమ్మతల్లి బోనాల వేడుకలను ఆదివారం ప్రజలు వైభవంగా అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. బోనాల వేడు కల్లో గ్రామ పెద్దలు దండెంపల్లి సైదులుగౌడ్, మాజీ సర్పంచ్ షబ్బీర్ బాబా, అనంతుల శ్రీనివాస్, పాలకూరి సైదులుగౌడ్, సుంకరి శ్రీను, నాగరాజుగౌడ్, దండెంపల్లి రవికుమార్ గౌడ్, పాలకూరి యాదయ్య, నకరికంటి సైదులు, సుంకరి వెంకటేశ్వర్లు గౌడ్, పాలకూరి శ్రీను, సల్వాది సైదులు, బొంగరాల నాగయ్య, కసపరాజు శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ గుడికి విరాళం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణంలోని 39 వార్డు గాంధీనగర్‌లో ముత్యాలమ్మ దేవాలయానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువనేత, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిఅభిమాని పల్లా రవితేజ రూ.25,116 విరాళాన్ని అందజేశారు. ఆదివారం దేవాలయంలో దేవాలయ కమిటీ నిర్వాహకులకు విరాళాన్ని అందజేసి దేవాలయ అభివృద్ధికి ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

రుణమాఫీ సమస్యల పరిష్కార మార్గాలు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



రుణమాఫీ సంబంధించి సమస్యలు పరిష్కరించడానికి మార్గదర్శకాలు ఈ రకంగా ఉన్నాయని జిల్లా వ్యవసాయ ఆదికారి శ్రీధర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో ఉన్న అన్ని బ్యాంకులు, సొసైటీస్ సంబంధించి మండల పరిధిలో ఉన్న అగ్రికల్చర్ ఆఫీసర్, ఏఈఓ ద్వారా పరీక్షిస్తారు అని తెలిపారు. ఏ రైతులయితే అభ్యంతరాలు ఇస్తున్నారో అగ్రికల్చర్ ఆఫీసర్ ఆ రైతు యొక్క రైతు సమాచార పత్రం సిఎల్ డబ్ల్యూ పోర్టల్ నుంచి రైతుకు అందజేస్తారు. ఒకవేళ గ్రీవెన్స్‌లో ఆధార్ కార్డు నెంబర్ తప్పుగా వస్తే వ్యవసాయ అధికారి వాళ్ళ యొక్క ఆధార్ కార్డుని తీసుకొని, సరైన ఆధార్ కార్డులో ఉన్న నెంబర్ నీ సిఎల్ డబ్ల్యూ పోర్టల్‌లో నమోదు చేయాలి ఒకవేళ రైతుకు ఆధార్ కార్డు నెంబర్ లేనిచో, ఇతర కార్డులు అనగా ఓటర్ కార్డ్ వెహికల్ లైసెన్స్ రేషన్ కార్డ్ రైతు యొక్క కావితాలను సిఎల్‌డబ్ల్యూ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలి అని తెలిపారు. గ్రీవెన్స్ నందు కుటుంబ సభ్యుల నిర్ధారణ కాకపోతే, వ్యవసాయ అధికారి వాళ్ళ కుటుంబం యొక్క అందరి ఆధార్ కార్డులు తీసుకొని వాటిని సిఎల్‌డబ్ల్యూ పోర్టల్‌లో పొందుపరచాలి అని తెలిపారు. రైతు సమాచార పత్రం నందు ఒకవేళ రైతుకి పట్టాదారు పాస్ పుస్తకం లేదు అని వస్తే అదే రైతు దగ్గర నుంచి పట్టాదారు పాస్ పుస్తకం తీసుకొని సిఎల్ డబ్ల్యూ పోర్టల్ నందు పాసుబుక్‌ను అప్లోడ్ చేయాలి అని అన్నారు. రైతు సమాచార పత్రం నందు ఆధార్ మిస్ మ్యాచ్ అయి ఉంటే అప్పుడు లోన్ అకౌంట్లో ఒక పేరు, ఆధార్ కార్డులో ఒక పేరుగా నమోదు అయ్యింది అని అర్థం, వాటిని లోన్ ఖాతాకు ఆధార్ కార్డు యొక్క పేరును సరిచేసి, ఆధార్ కార్డులో ఉన్న పేరును సిఎల్ డబ్ల్యూ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలి అన్నారు. రైతు యొక్క రుణమాఫీ ప్రిన్సిపుల్ అమౌంట్, ఇంట్రెస్ట్ అమౌంట్ తక్కువగా పడినట్లయితే అట్టి రైతులు ఒక దరఖాస్తు ఫారాన్ని తీసుకొని వారి యొక్కలోన్ తేదీల వివరాలు మొత్తం క్లుప్తంగా రాసి సిఎల్ డబ్ల్యూ పోర్టల్ నందు అప్లోడ్ చేయాలి అని తెలిపారు. తెలిపిన మార్గదర్శకాల ప్రకారం రుణమాఫీకి సంబంధించిన సమస్యలను ప్రతిరోజు డైరెక్టరేట్ ఆఫ్ అగ్రికల్చర్ హైదరాబాద్ కు పంపి పరీక్షించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

21న ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ భారత్ బంద్

- మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల 21న భారత్ బంద్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు తెలిపారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని జెడ్పీ విశ్రాంతి భవనంలో మాల మహానాడు సమావేశం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ ఉపవర్గీకరణకు రాష్ట్రాలకు స్వేచ్ఛ కల్పిస్తూ ఇచ్చిన సుప్రీం తీర్పును నిరసిస్తూ 21వ తేదీన దేశంలోని వివిధ దళిత సంఘాలు అన్ని భారత్ బంద్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. భారత్ బంద్‌కు ఎవరు అంతరాయం కలిగించిన జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని పేర్కొన్నారు. బంద్ చేయకుండా ససేమీరా అంటే జరిగే పరిణామాలకు, బందుకు పిలుపునిచ్చిన వారికి గాని బందులో పాల్గొన్న వారికి గాని ఎలాంటి సంబంధాలు ఉండవని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేకల సైదులు, మాలల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు అద్దంకి రవీందర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చింతపల్లి బాలకృష్ణ, మాల మహానాడు నాయకులు అద్దంకి రామకోటి, పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణానికి చెందిన కొండ వెంకన్న కుమారుడి వివాహానికి, తుమ్మనగోటి మధు వివాహానికి, వంగాల గోవిందరెడ్డి కుమార్తె వివాహానికి, కేతేపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన కొడిదల రవి కుమార్తె వివాహానికి, యంపల్ల సుధాకర్‌రెడ్డి కుమార్తె వివాహానికి, కట్టంగూర్ మండలం చెర్వుఅన్నారం గ్రామానికి నంద్యాల శేఖర్ రెడ్డి కుమారుడి వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వేర్వేరుగా హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-శాలిగౌరారం



శాలిగౌరారం మండలం గురజాల జెడ్పీ స్కూల్ లోని 1995-96 ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఆదివారం జరుపుకున్నారు. దాదాపు 30 ఏళ్ల తరువాత వారు ఒకే వేదిక మీద కలుసుకోవడంతో వారి సంతోషానికి అవధులు లేవు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన అప్పటి హెచ్‌ఎం చిక్కు చంద్రమౌళి, ఉపాధ్యాయులు శాంబయ్య, మెంచు వెంకన్న, కోమటిరెడ్డి రాంరెడ్డి, రామ్మూర్తి, మారోజు వెంకన్నలను ఘనంగా సన్మానిచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకటేశం, శివాజీ, ఓంకారం, నాగరాజు, శ్రీనివాస్, వెంకన్న సత్తయ్య, జ్యోతి బాస్, నర్సయ్య, గీత, సువర్ణ, జ్ఞానేశ్వరి, మమత, సునీత, జ్యోతి, హరికృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

రావిటి గాయత్రి చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామ కాంగ్రెస్ పార్టీ కో శాధికారి, పద్మశాలి యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు రావిటి రమేష్ స తీమణి రావిటి గా యత్రి దశదినకర్మ సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వెల్లంకి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఐటిపాముల పెద్దులు, మాజీ అధ్యక్షులు తాటిపాముల జంగయ్య గౌడ్, సహాయ కార్యదర్శి రుద్ర వెంకటేష్, మిర్యాల వెంకటేశం, ఐటిపాముల శివ, సిహెచ్ యాదగిరి, గణేష్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-పెద్దవూర

గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన సంఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్రంగా గాయాలైన ఘటన మండలంలో చోటు చేసుకుంది.ఎస్సై వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాదులోని బహుదూర్ పురాకు చెందిన మునిగల సంజయ్ (19) అను అతను హైదరాబాద్ లోని అవంతి కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. శనివారం సంజయ్ మరియు అతని స్నేహితుడైన గాధ సందీప్ (30) కలిసి నాగార్జునసాగర్ డ్యాం చూడడానికి గాను వాళ్ళ యొక్క స్కూటీ పై నాగార్జునసాగర్ కు వెళ్ళినారు. తిరిగి వారు హైదరాబాద్ కు వెళ్తున్న క్రమంలో రాత్రి సుమారు 7:15 గంటల సమయంలో మండల పరిధిలోలోని పొట్టి వాని తండ సమీపంలోకి వచ్చే సరికి, అదే సమయంలొ పెద్దవూర వైపు నుండి నాగార్జునసాగర్ వైపు వెళ్తున్న ఒక గుర్తు తెలియని వాహనం సంజయ్, సందీప్ వెళ్తున్న స్కూటీకి ఢీ కొట్టింది.దాంతో స్కూటీపై ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలైనాయి. వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని కామినేని ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా మార్గ మధ్యలో మునిగల సంజయ్ చనిపోవడం జరిగింది సందీప్ తీవ్రగాయాలతో కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతిని మేనమామ మాడిశెట్టి నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.